విశాఖపట్టణం
మంగళవారం 9 జూన్ 2026

For a pure tomorrow..

జయ జయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక:136 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

# 10న ఢిల్లీకి బాబు, పవన్

## ఎన్డీఏ కీలక సమావేశానికి హాజరు



(అమరావతి - జయజయహే)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రేపు(మంగళవారం) ఢిల్లీకి వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జూన్ 10వ తేదీన నిర్వహించనున్న ఎన్డీఏ ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల సమావేశంలో వీరు పాల్గొననున్నారు. మోదీ ప్రభుత్వం కేంద్రంలో ..మిగతా 2లో




# రికార్డు ఆఫ్ రైట్స్

### పాస్ బుక్స్‌కు కరెన్సీ తరహా సెక్యూరిటీ
### బ్లాక్ చెయిన్ టక్నాలజీతో రూపకల్పన
### వంద శాతం ఆటో మ్యుటేషన్ అమల్లోకి
### ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
### సిద్ధాంతంలో మీ భూమి - మీ హక్కు అమలు

(ఏలూరు, జయజయహే)

పశ్చిమగోదావరి జిల్లా సిద్ధాంతంలో జరిగిన 'మీ భూమి- మీ హక్కు' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. "భూమి రైతులదైతే... గత పాలకులు పొలం సరిహద్దు రాళ్లు, పాస్ పుస్తకాలపై తమ సొంత బొమ్మలు ముద్రించుకున్నారు. భూతం తరహాలో రైతుల వెంటపడి, ప్రజల సొమ్ము రూ.800 కోట్లు పెట్టి గెలాక్సీ గ్రానైట్ రాళ్లపై బొమ్మలు వేసుకున్న దుర్మార్గుల పాలన అది.' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బ్రిటిషర్ల కాలం నాటి పటిష్టమైన రెవెన్యూ రికార్డులను గత పాలకులు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరిట ఒక నల్ల చట్టాన్ని తెచ్చి తారుమారు చేశారని, ..మిగతా 2లో


# స్టీల్ ప్లాంట్‌లో ఘోరం

## 9 మంది సజీవ దహనం.. మరో ఆరుగురికి గాయాలు

(విశాఖపట్నం - జయజయహే)

**విశాఖ స్టీల్ ప్లాంట్‌లో సోమవారం భారీ ప్రమాదం జరిగింది. ప్లాంట్‌లోని స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2 విభాగంలో కార్మికులు విధులు నిర్వహిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మోల్టెన్ మెటల్ ల్యాడల్ నుంచి బకెట్లు కుప్పకూలాయి. ల్యాడల్‌లో ఉన్న ద్రవ లోహం అకస్మాత్తుగా కిందపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ప్రమాదస్థలిలో 9 మంది కార్మికులు మృతిచెందగా, మరో ఏడుగురికి గాయాలయ్యాయి.**

## స్టీల్ లిక్విడ్ లీక్‌తో ప్రమాదం





ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తోంది.ప్రమాదం జరిగిన వెంటనే ప్లాంట్ యాజమాన్యం అత్యవసర భద్రతా చర్యలు చేపట్టింది. గాయపడిన కార్మికులను వెంటనే సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో ప్లాంట్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి.ఈ ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ల్యాడల్‌లోని ద్రవ లోహం ఎందుకు కిందపడింది?, సాంకేతిక లోపమా? లేక భద్రతా ప్రమాణాల్లో ఏదైనా నిర్లక్ష్యం జరిగిందా? అనే కోణాల్లో అధికారులు దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని ఉన్నతాధికారులు పరిశీలించి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. అధికారిక నివేదిక వచ్చిన తర్వాతే గాయపడిన వారి సంఖ్య, మరణాల వివరాలు, ప్రమాదానికి గల అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# పెళ్లికి ముందు శారీరక బంధం నేరం కాదు

### పరస్పర అంగీకార సంబంధం వ్యక్తిగతం
### జీవితానికి ఎలాంటి బ్లాక్ మార్క్ కానే కాదు
### బ్రేకప్‌లను సాకుగా చూపి ఉద్యోగావకాశాలు దెబ్బతీయొద్దు
### సుప్రీంకోర్టు సంచలనాత్మక తీర్పు

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)




పెళ్లికి ముందు యువతీ యువకులు పరస్పర అంగీకారంతో పెట్టుకునే శారీరక సంబంధాలు నేరం కాదని, అది వారి వ్యక్తిగత జీవితానికి ఎలాంటి 'బ్లాక్ మార్క్' కాదని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఒక సంచలనాత్మక తీర్పులో స్పష్టం చేసింది. సమాజంలో వస్తున్న మార్పులను నియామక సంస్థలు గమనించాలని, గతంలో జరిగిన వ్యక్తిగత గొడవలు లేదా బ్రేకప్‌లను సాకుగా చూపి అభ్యర్థుల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీయకూడదని కోర్టు హితవు పలికింది. తెలంగాణకు చెందిన ఒక యువకుడి పదేళ్ల సుదీర్ఘ పోరాటానికి న్యాయం చేకూరుస్తూ సుప్రీంకోర్టు ఈ కీలక తీర్పును వెలువరించింది. తెలంగాణకు చెందిన గాజుల తిరుపతి అనే యువకుడికి 2014లో పోలీస్ ఆఫీసర్ కావాలనే పెద్ద కల ఉండేది. అదే సమయంలో అతను నివసించే ప్రాంతంలోని ఒక యువతితో ప్రేమాయణం సాగించాడు. అయితే కొన్ని కారణాల వల్ల వారి బంధం తెగిపోయింది. దాంతో ఆ యువతి, తిరుపతి తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఇందులో ..మిగతా 2లో



# విజయసాయిరెడ్డి స్కెచ్ ఏంటో..!

### జార్ఖండ్ రాజ్యసభకు నామినేషన్ల పేపర్లు కొనుగోలు
### పరిమళ నత్వానీ కోసమేనా అని అనుమానం
### డమ్మీ క్యాండిడేట్ గా దాఖలు చేసే అవకాశం
### రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ

2



# ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాల్సిందే

### అధికారులకు పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

(అమరావతి - జయజయహే)

గోదావరిలో కాలుష్యాన్ని వదులుతున్న ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. ఇటీవల రాజమహేంద్రవరంలో గోదావరి నది కాలుష్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాడు సేకరించిన నమూనాలను ప్రయోగశాలలో పరీక్షించిన అనంతరం వచ్చిన నివేదికలన పవన్ పరిశీలించారు. ఆపై ఈ నివేదికలపై రాజమహేంద్రవరం జిల్లా అధికారులతో వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత పరిమాణం కంటే భారీ స్థాయిలో ప్రమాదకర రసాయనాలు గోదావరిలో కలుస్తున్నట్లు నివేదికలో తేలిందన్నారు. ఇంత జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ..మిగతా 2లో

# ఎస్ఐఆర్‌పై సీజేఐకి లేఖ

### ధరలు, నిరుద్యోగం పెరుగుదలపై అఖిలపక్షం
### నీట్ లీక్ బాధ్యతగా మంత్రి రాజీనామా చేయాలి
### సమస్యలపై పార్లమెంట్‌లో ఉమ్మడి పోరాటం
### ఇండియా కూటమి సమావేశంలో కీలక నిర్ణయాలు




(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

దేశ రాజధానిలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సోమవారం 'ఇండియా' కూటమి అగ్రనేతలు సమావేశమయ్యారు. మొత్తం 25 ప్రతిపక్ష పార్టీల నాయకులు హాజరైన ఈ భేటీలో జాతీయ రాజకీయాలు, ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశం అనంతరం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, ..మిగతా 2లో

# తదుపరి దర్యాప్తు చేయాలి

### వివేకా కేసులో కీలక పరిణామం



2




# ఆర్టీసీలో పోరుబాట

### జూన్ 16 నుంచి రాష్ట్రంలో నిరసనలు
### ప్రైవేటు ఆపరేటర్లతో ఎలక్ట్రిక్ బస్సులపై ఆగ్రహం
### 28 తర్వాత భవిష్యత్తు కార్యాచరణ ప్రకటన

2

# ఎస్ఐఆర్‌పై సీజేఐకి లేఖ

మొదటి పేజీ తరువాయి...

మమతా బెనర్జీ తదితర నేతలతో కలిసి మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ భేటీలో ఐదు ప్రధాన అంశాలపై కూటమి ఏకాభిప్రాయానికి వచ్చిందని ఆయన ప్రకటించారు. ఎన్నికల్లో అక్రమాలు, ఓట్ల తొలగింపు, 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ప్రక్రియలో జరుగుతున్న లోపాలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌కు సంయుక్తంగా లేఖ రాయాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఈ లేఖను త్వరలోనే సీజేఐకి అందజేయనున్నారు. నీట్ , సీబీఎస్ఈ పరీక్షల నిర్వహణలో జరిగిన లోపాలు, అక్రమాలపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. "లక్షలాది మంది యువత భవిష్యత్తుతో ఆడుకుని, వారికి ద్రోహం చేసినందుకు గాను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలి." అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు.

దేశంలో ప్రస్తుతం నెలకొన్న క్లిష్టమైన ఆర్థిక పరిస్థితి, పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు మరియు సమాజంలోని పీడిత వర్గాలపై జరుగుతున్న అణచివేతపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఒక 'సర్వపక్ష సమావేశాన్ని' ఏర్పాటు చేయాలని కూటమి డిమాండ్ చేసింది. ఇండియా కూటమి నేతలు ఇకపై ప్రతి రెండు నెలలకోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే తదుపరి కూటమి సమావేశాన్ని వచ్చే ఆగస్టు నెలలో హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఖచ్చితమైన




తేదీలను త్వరలోనే ఖరారు చేస్తారు.

### పార్లమెంట్‌లో ఉమ్మడి పోరాటం

రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో విపక్షాల మధ్య మెరుగైన సమన్వయం కోసం నిరంతరం సమావేశం కావాలని నేతలు నిర్ణయించారు. పార్లమెంట్ వేదికగా ప్రజా సమస్యలపై ఉమ్మడి వ్యూహంతో ముందుకు వెళ్తామని, ఎప్పటికప్పుడు లోక్‌సభ ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో సమావేశమవనున్నట్లు ఖర్గే తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రాంతీయ శక్తులైన తృణమూల్ కాంగ్రెస్ , డీఎంకే పార్టీలు ఎదురుదెబ్బలు తిన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. కూటమిలోని అంతర్గత విభేదాలను పక్కనబెట్టి ఉమ్మడిగా సాగాలని నేతలు నిర్ణయించారు. ఈ భేటీకి రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లాతో పాటు పలువురు లెఫ్ట్ పార్టీల నేతలు హాజరయ్యారు. శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రే, జేఎంఎం నేత హేమంత్ సోరెన్ లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డి స్కెచ్ ఏంటో..!

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

జార్ఖండ్ రాజ్యసభ ఎన్నికల వేళ రాంచీ నుండి ఢిల్లీ వరకు పొలిటికల్ హీట్ ఒక్కసారిగా పెరిగింది. అధికార ఇండియా కూటమిలో జార్ఖండ్ ముక్తి మోర్చా , కాంగ్రెస్ మధ్య నెలకొన్న వివాదం ఎట్టకేలకు సమసిపోయింది. సీఎం హేమంత్ సోరెన్, కాంగ్రెస్ పరిశీలకుల మధ్య జరిగిన చర్చల అనంతరం.. జేఎంఎం తరపున మాజీ మంత్రి బైద్యనాథ్ రామ్, కాంగ్రెస్ తరపున ఏఐసీసీ సెక్రటరీ ప్రణవ్ ఝా బరిలోకి దిగుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 81 మంది సభ్యులున్న జార్ఖండ్ అసెంబ్లీలో ఒక రాజ్యసభ సీటు గెలవడానికి 28 మొదటి ప్రాధాన్యత ఓట్లు అవసరం కాగా, అధికార కూటమికి 56 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. ఈ లెక్కన కూటమిలోని రెండు సీట్లు సులభంగా గెలిచే అవకాశం ఉన్నప్పటికీ, తెరవెనుక జరుగుతున్న 'థర్డ్ క్యాండిడేట్' వ్యూహాలు ఇప్పుడు అందరినీ ఉత్కంఠకు గురిచేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో అసలైన సస్పెన్స్ ఎక్కడ మొదలైందంటే.. నామినేషన్ల దాఖలుకు సమయం దగ్గర పడుతున్న వేళ ముగ్గురు ప్రముఖులు నామినేషన్ పత్రాలను కొనుగోలు చేయడం కలకలం రేపింది. బీజేపీ ప్రతినిధి గౌరవ్ వల్లభ్, ప్రముఖ పారిశ్రామికవేత్త, సిట్టింగ్ ఎంపీ పరిమళ్ నత్వానితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాజీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి. విజయసాయిరెడ్డి జార్ఖండ్ రాజ్యసభ ఎన్నికల కోసం నామినేషన్ పత్రాలు తీసుకోవడం జాతీయ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే, అసలు ఏపీకి చెందిన విజయసాయిరెడ్డి జార్ఖండ్ నుండి నామినేషన్ పేపర్లు ఎందుకు కొనుగోలు చేశారు? ఎవరి కోసం కొనుగోలు చేశారు? అనే ప్రశ్నలు ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్‌లో విపరీతంగా హల్‌చల్ చేస్తున్నాయి. విజయసాయిరెడ్డి స్వయంగా పోటీ చేయడానికి ఈ పత్రాలను కొనుగోలు చేయలేదని, దీని వెనుక ఒక పెద్ద కార్పొరేట్, జాతీయ రాజకీయ వ్యూహం దాగి ఉందనే ప్రచారం జరుగుతోంది. పారిశ్రామికవేత్త పరిమల్ నత్వానికి మద్దతుగా , ఎన్డీయే కూటమి తరపున వ్యూహాత్మక డమ్మీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు, ఏదైనా ఊహించని పొలిటికల్ ఈక్వేషన్ మారితే రంగంలోకి దిగడానికి క్లియర్ రూట్ ఉంచుకునేలా ఆయన ఈ పత్రాలను సేకరించినట్లు తెలుస్తోంది. గతంలో పరిమల్ నత్వాని జార్ఖండ్ నుండి పోటీ చేసినప్పుడు జేఎంఎం మద్దతు ఇచ్చింది. ఇప్పుడు కూడా నత్వాని స్వయంగా సీఎం హేమంత్ సోరెన్‌ను కలవడం, ఈ పరిణామాలన్నింటినీ విజయసాయిరెడ్డి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నట్లుగా నామినేషన్ పత్రాలు తీసుకోవడం వెనుక ఆయనకు ఉన్న అపారమైన ఫైనాన్షియల్ , పొలిటికల్ నెట్‌వర్కింగ్ కారణమని భావిస్తున్నారు. ప్రస్తుతం జార్ఖండ్ అసెంబ్లీలో జేఎంఎంకు 34 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇందులో ఒక అభ్యర్థి విజయానికి 28 ఓట్లు పోగా, ఇంకా 6 అదనపు ఓట్లు మిగిలి ఉంటాయి. ఈ ఆరు ఓట్లను కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ ఝాకు బదిలీ చేస్తామని జేఎంఎం బహిరంగంగా చెబుతున్నప్పటికీ, లోపల మాత్రం ఇంకా ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వలేదు. సరిగ్గా ఈ ఆరు ఓట్లను, అలాగే ప్రతిపక్ష బీజేపీ , దాని మిత్రపక్షాల ఓట్లను నమ్ముకునే పరిమల్ నత్వాని ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగేందుకు స్కెచ్ వేశారు. ఒకవేళ నత్వాని గనుక ఎన్డీయే మద్దతుతో రంగంలోకి దిగితే, కాంగ్రెస్ అభ్యర్థి విజయం కష్టతరంగా మారుతుంది. మొత్తంగా చూస్తే, జార్ఖండ్ రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసే సమయానికి ఎంత మంది ఫైనల్‌గా బరిలో ఉంటారనే దానిపై క్లారిటీ రానుంది. బీజేపీ తొలుత గౌరవ్ వల్లభ్‌ను రంగంలోకి దించాలని భావించినా, ఇప్పుడు వ్యూహం మార్చి నత్వానికి తెరవెనుక మద్దతు ఇచ్చేలా కనిపిస్తోంది. మరి ఈ కార్పొరేట్ చదరంగంలో విజయసాయిరెడ్డి కొనుగోలు చేసిన నామినేషన్ పత్రాల వెనుక ఉన్న అసలైన లబ్ధిదారుడు ఎవరు? జేఎంఎం ఆరు మిగులు ఓట్లు ఎటు వైపు పడతాయి? అనేది రాబోయే రెండు రోజుల్లో తేలిపోనుంది.

# ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాల్సిందే

మొదటి పేజీ తరువాయి...

ప్రశ్నించారు. నెలకు ఒకసారి నమూనాలు సేకరిస్తున్నట్లు అధికారులు బదులు ఇచ్చారు. మరి అలాంటప్పుడు ఇంత కలుషితమవుతుంటే చర్యలు ఎందుకు తీసుకోలేదని పవన్ అధికారులను అడిగారు. అంతేకాకుండా వెంటనే ఆంధ్ర పేపర్ మిల్స్ యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిప్యూటీ సీఎం పవన్ ఆదేశించారు. పర్యవేక్షణ సరిగా చేయని రాజమహేంద్రవరం కార్పొరేషన్‌కు సైతం నోటీసులు ఇవ్వాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను పవన్ ఆదేశించారు. గోదావరి పుష్కరాలు పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు పవన్ స్పష్టమైన సూచనలతో దిశానిర్దేశం చేశారు. రాబోయే గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని నదిని కాలుష్యరహితంగా తీర్చిదిద్దేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు గతంలోనూ కీలక ఆదేశాలు జారీ చేశారు. 'స్వచ్ఛ గోదావరి – – పవిత్ర పుష్కరాలు' లక్ష్యంగా ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని 6 జిల్లాల్లో గల 262 పుష్కర పంచాయతీలను గుర్తించి, వాటిని మురుగురహిత పంచాయతీలుగా మార్చాలని స్పష్టం చేశారు. మురుగు నీరు నేరుగా జీవనదిలో కలవకుండా మున్సిపాలిటీల సామర్థ్యానికి అనుగుణంగా మురుగు శుద్ధి ప్లాంట్ల (ఎస్‌టీపీ) నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కాలుష్య నివారణ పనుల కోసం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (పీసీబీ) మంజూరు చేసిన రూ.100 కోట్ల నిధులను వినియోగించాలని ఆదేశించారు.

# తదుపరి దర్యాప్తు చేయాలి

## వివేకా కేసులో కీలక పరిణామం

(హైదరాబాద్ - జయజయహే)


మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించిన విచారణలో భాగంగా సీబీఐ కోర్టులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో తదుపరి దర్యాప్తు చేపట్టాలని కోరుతూ వివేకా కుమార్తె వైఎస్ సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. మరోవైపు సునీత తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, గతంలో సీబీఐ దర్యాప్తు సమగ్రంగా జరగలేదని తెలిపారు. ఇటీవల సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవద్దని కోర్టును కోరారు. కేసులో ఇంకా కొన్ని కీలక అంశాలపై సమగ్ర విచారణ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల సీబీఐ, కిరణ్ యాదవ్, చైతన్య రెడ్డిని విచారించిన అనంతరం, ఈ హత్య కేసులో వారి ప్రమేయానికి ఆధారాలు లేవని పేర్కొంటూ అదనపు ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన విషయం న్యాయస్థానంలో ప్రస్తావనకు వచ్చింది. ఈ అంశంపైనే ఇరుపక్షాల మధ్య వాదనలు జరిగాయి. వాదనలు విన్న సీబీఐ కోర్టు ఈ కేసు తదుపరి విచారణను జూన్ 16వ తేదీకి వాయిదా వేసింది. ఆ రోజు తదుపరి దర్యాప్తు అవసరమా..? కాదా..? అనే అంశంపై మరిన్ని వాదనలు వినిపించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా నిందితుల తరఫు న్యాయవాదులు కూడా సీబీఐ కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. ఇప్పటికే ఈ కేసులో సీబీఐ దర్యాప్తు పూర్తయిందని, అందువల్ల మరింత దర్యాప్తు అవసరం లేదని వారు వాదించారు. ఈ కేసుకు సంబంధించిన అన్ని ముఖ్యమైన అంశాలను సీబీఐ పరిశీలించి నివేదిక సమర్పించిందని నిందితుల తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు.



# పెళ్లికి ముందు శారీరక బంధం నేరం కాదు

మొదటి పేజీ తరువాయి...

ఎలాంటి లైంగిక దాడి ఆరోపణలు లేవు. ఆ తర్వాత 2015లో ఇరువర్గాలు లోక్ అదాలత్‌ను ఆశ్రయించి, పరస్పర అవగాహనతో ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకుని కేసును ముగించాయి. కొన్నేళ్ల తర్వాత తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది. తిరుపతి కష్టపడి చదివి పరీక్షలన్నింటిలోనూ ఉత్తీర్ణుడై ఉద్యోగానికి ఎంపికయ్యాడు. బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్ ఫామ్‌ను భర్తీ చేసే సమయంలో తిరుపతి అత్యంత నిజాయితీగా వ్యవహరించాడు. 2014లో తనపై నమోదైన కేసు వివరాలను, అది లోక్ అదాలత్‌లో ఎలా పరిష్కారమైందో అంతా స్పష్టంగా పేర్కొన్నాడు. ఎలాంటి నేర చరిత్ర లేకపోయినా, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ మాత్రం దీనిపై కఠినంగా వ్యవహరించింది. పెళ్లి నిశ్చయించుకుని తప్పుకోవడం అంటేనే నైతిక ప్రవర్తన సరిగ్గా లేకపోవడమేనని భావిస్తూ, అతని ఎంపికను రద్దు చేసింది. తన కల చెదిరిపోవడంతో తిరుపతి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాడు. సింగిల్ జడ్జి అతనికి అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ, బోర్డు అప్పీల్ చేయడంతో డివిజన్ బెంచ్ ఆ తీర్పును రివర్స్ చేసింది. అభ్యర్థి అర్హతను నిర్ణయించే తుది హక్కు ప్రభుత్వానిదేనని పేర్కొంది. దీంతో తిరుపతి చివరగా సుప్రంకోర్టును ఆశ్రయించాడు. జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ ఈ కేసును నిశితంగా పరిశీలించి, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. లోక్ అదాలత్‌లో కేసును రాజీ చేసుకోవడం అంటే నేరాన్ని అంగీకరించినట్లు కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా, బోర్డు ఆలోచనా విధానం ఆధునిక సమాజానికి ఆమడ దూరంలో ఉందని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. ప్రస్తుత కాలంలో పెళ్లికి ముందు ఇద్దరు వయోజనులు పరస్పర అంగీకారంతో బంధాన్ని కొనసాగించడం సర్వసాధారణమని, ఆ బంధం పెళ్లి వరకు వెళ్లనంత మాత్రాన అభ్యర్థి నైతిక ప్రవర్తన చెడ్డదని ముద్ర వేయలేమని కోర్టు తేల్చి చెప్పింది. యజమానులకు ఉద్యోగులను ఎంపిక చేసుకునే హక్కు ఉన్నప్పటికీ, అది పక్షపాతంతో లేదా అన్యాయంగా ఉండకూడదని స్పష్టం చేసింది. పదేళ్ల క్రితం ఆ యువతే స్వయంగా కేసును ఉపసంహరించుకున్నందున, తిరుపతి చట్టాన్ని ఉల్లంఘించాడనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు పేర్కొంది. తిరుపతిపై ఉన్న ఆరోపణలను తొలగిస్తూ, అతనికి వెంటనే కానిస్టేబుల్ ఉద్యోగం ఇవ్వాలని రిక్రూట్‌మెంట్ బోర్డును సుప్రీంకోర్టు ఆదేశించింది. ఒక వ్యక్తి గతాన్ని, వ్యక్తిగత సంబంధాలను సాకుగా చూపి ప్రభుత్వ ఉద్యోగాన్ని నిరాకరించే హక్కు ఎవరికీ లేదని ఈ చారిత్రాత్మక తీర్పు ద్వారా స్పష్టమైంది.



# రికార్డు ఆఫ్ రైట్స్

మొదటి పేజీ తరువాయి...

భూములు కాజేసేందుకు ప్రయత్నించారని చంద్రబాబు మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే ఆ నల్ల చట్టాన్ని రద్దు చేసి భూ యాజమాన్య హక్కులను రక్షించామని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి చేసిన దుర్మార్గాన్ని ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వానికి మూడేళ్ల సమయం పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.

క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ వంటి అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సరికొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని సీఎం ప్రకటించారు. కరెన్సీ నోట్లకు ఉండే అన్ని రకాల భద్రతా ఫీచర్లతో, అధికారిక 'రాజముద్ర'తో వీటిని ముద్రిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 6,688 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి, 26.46 లక్షల మందికి పుస్తకాలు అందజేశామని.. మిగిలిన 62.32 లక్షల మందికి కూడా నిర్దేశిత గడువులోగా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు మేలు చేసేలా రెవెన్యూ వ్యవస్థను వివాద రహితంగా తీర్చిదిద్దుతున్నట్లు సీఎం వివరించారు. ఇప్పటికే 1836 గ్రామాల్లో తుది రికార్డ్ ఆఫ్ రైట్స్ పూర్తి చేశామన్నారు. అమ్మకం, బహుమతి, విభజన వంటి 9 లక్షల లావాదేవీలకు 100 శాతం ఆటో మ్యుటేషన్ తెచ్చామని, వాట్సాప్ ద్వారా ట్రాకింగ్ సదుపాయం కల్పించామన్నారు.

'రూ.10 లక్షల లోపు ఆస్తుల వారసత్వ బదిలీని కేవలం రూ.100 తోనే చేస్తున్నాం. అంతకు మించితే రూ.1,000 స్టాంప్ డ్యూటీ చాలు. 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనామ్ భూములను, 15 జిల్లాల్లోని 33,012 ఎకరాల షరతు గల పట్టా భూములపై ఉన్న ఆంక్షలను తొలగించి హక్కుదారులకు అప్పగించాం. చిత్తూరు జిల్లా శెట్టిపల్లి భూముల వివాదాన్ని కూడా పరిష్కరించాం.' అని చంద్రబాబు అన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాలు దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణలని సీఎం చంద్రబాబు కొనియాడారు. గత ప్రభుత్వంలో ధాన్యం అమ్ముకోవడానికి రైతులు ఇబ్బంది పడేవారని, ఆరు నెలలైనా డబ్బులు వచ్చేవి కావని.. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో 24 గంటల్లోనే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రంతో కలిపి ఏడాదికి రూ.20 వేలు ఇస్తూ, ఇప్పటికే 46 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్లు జమ చేశామన్నారు.

పశ్చిమాసియా యుద్ధం వల్ల ఆక్వా రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని, దాణా రేట్లు పెరగడంతో సోయాబీన్ మీల్ దిగుమతులపై సుంకాలు తగ్గించాలని కేంద్రాన్ని కోరామని, త్వరలోనే నిర్ణయం వస్తుందని చంద్రబాబు తెలిపారు. ఆక్వా జోన్ పరిధిలోని చెరువులకు రూ.1.50 కే యూనిట్ విద్యుత్ అందిస్తున్నట్లు ప్రకటించారు. వ్యర్థాల నుంచి న్యూట్రాసిటికల్ ఔషధాలు తయారు చేసేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తామన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసుకుందని, అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని సీఎం చెప్పారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు మిగిల్చిందని దుయ్యబట్టారు.

# 10న ఢిల్లీకి బాబు, పవన్

మొదటి పేజీ తరువాయి...

మూడోసారి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. దేశవ్యాప్తంగా ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు హాజరుకానుండగా, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, రాష్ట్రాలతో సమన్వయం వంటి అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. అదేవిధంగా, త్వరలో జరగబోయే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అంశం కూడా ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల పాత్ర, భవిష్యత్తు రాజకీయ వ్యూహాలు, రాష్ట్రాల అభివృద్ధి ప్రణాళికలపై కూడా చర్చలు జరగవచ్చని సమాచారం. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కీలక అంశాలు, రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులు, కేంద్ర సహాయ నిధులు, పెండింగ్‌లో ఉన్న విభజన హామీలపై సీఎం చంద్రబాబు కేంద్ర నాయకత్వంతో చర్చించే అవకాశం ఉంది.

# ఆర్టీసీలో పోరుబాట

## జూన్ 16 నుంచి రాష్ట్రంలో నిరసనలు

## ప్రైవేటు ఆపరేటర్లతో ఎలక్ట్రిక్ బస్సులపై ఆగ్రహం

## 28 తర్వాత భవిష్యత్తు కార్యాచరణ ప్రకటన

(అమరావతి - జయజయహే)

ఎలక్ట్రిక్ బస్సులే ఇప్పుడు ఏపీఎస్ఆర్టీసీలో కొత్త ఉద్యమానికి కేంద్రబిందువుగా మారాయి. ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ప్రైవేటీకరణకు తలుపులు తెరుస్తున్నారు అంటూ ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రభుత్వంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. విజయవాడలో జరిగిన కీలక సమావేశంలో ఉద్యోగ సంఘాలు భవిష్యత్ పోరాట కార్యాచరణకు శ్రీకారం చుట్టాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లతో నడపాలనే నిర్ణయం సంస్థ ఉనికికే ముప్పుగా మారుతుందని ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ జేఏసీ నేతలు దామోదర్, నరసయ్య వ్యాఖ్యానించారు. ఇది కేవలం బస్సుల నిర్వహణ అంశం కాదని.. దశలవారీగా ఆర్టీసీని ప్రైవేటీకరించే ప్రక్రియలో భాగమని ఆరోపించారు..ఈ నిర్ణయం అమలైతే ఉద్యోగుల భద్రత, ఉపాధి అవకాశాలు దెబ్బతినడంతో పాటు ప్రభుత్వ రంగ రవాణా వ్యవస్థ బలహీనపడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందుకే అన్ని ఉద్యోగ సంఘాలు ఒక్క వేదికపైకి వచ్చి సంయుక్త కార్యాచరణకు సిద్ధమైనట్లు వెల్లడించారు. ప్రభుత్వానికి తమ అభ్యంతరాలను తెలియజేస్తూ జూన్ 11న ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు, అలాగే ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించనున్నారు. ఆ తర్వాత కూడా స్పందన రాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని నిర్ణయించారు. జూన్ 16 నుంచి 20 వరకు రాష్ట్రంలోని నాలుగు జోన్ల పరిధిలో ఐదు చోట్ల నిరసన కార్యక్రమాలు నిర్వహించనుండగా, జూన్ 23, 24 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలు, యూనిట్లలో ఉద్యోగులు ఎర్ర రిబ్బన్లు ధరించి విధులకు హాజరవడంతో పాటు డిపో గేట్ల వద్ద ధర్నాలు చేపట్టనున్నారు. ఇక ఈ నెల 28 తేదీన మరోసారి సమావేశమై తదుపరి దశ పోరాట కార్యాచరణపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునఃసమీక్షించకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమానికి సిద్ధమవుతామని జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

### స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులకు

# నా ప్రగాఢ సానుభూతి: కె.కె రాజు







**విశాఖపట్నం (జయ జయహే)**

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాద సంఘటనలో హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితులను పరిశీలించిన విశాఖ జిల్లా వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు కె కె రాజు, ప్రమాద సంఘటనలో పలువురు కార్మికులు మృతి చెందడం అత్యంత విషాదకరమని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్టీల్ మెల్టింగ్ షాప్-2 (ఎస్ఎంఎస్-2)లో హాట్ మెటల్ బకెట్లు కూలిపోవడంతో లిక్విడ్ స్టీల్ కార్మికులపై పడటం వల్ల పలువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారికి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సందర్శించిన వారిలో గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి ,పార్టీ శ్రేణులు పి.వి సురేష్,రాయుపురెడ్డి అనిల్,గోవింద్,జీలకర్ర నాగేంద్ర, మనోజ్, రమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నించాలి

### వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాల్

**రాజమహేంద్రవరం, జయజయహే బ్యూరో:**

రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలోని బొమ్మూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం పార్టీ నాయకుల సమావేశం, ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ హాజరై మాట్లాడారు.రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఆశించిన ప్రయోజనాలు అందలేదని ఆయన విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలుపై ప్రశ్నించాలని, ప్రభుత్వం చేపట్టిన విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. “వెన్నుపోటు” కార్యక్రమంలో భాగంగా గత రెండేళ్ల పాలనకు సంబంధించిన అంశాలపై ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించారు.ప్రతి నాయకుడు, కార్యకర్త గ్రామ, వార్డు స్థాయిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఐదు గ్యాస్ సిలిండర్లు, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, రైతు భరోసా, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 50 ఏళ్లకే పింఛన్ వంటి హామీల అమలుపై ప్రజలకు వివరించాలని సూచించారు. వైఎస్సార్‌సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




### కల్తీ పాల బాధిత చిన్నారులకు

## వైద్యం కొనసాగించాలి

### మాజీ ఎంపీ మార్గాని భరత్

**రాజమహేంద్రవరం, జయజయహే బ్యూరో:**

రాజమహేంద్రవరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ కల్తీ పాల ఘటన బాధిత చిన్నారులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలతో కలిసి మాట్లాడిన ఆయన, చిన్నారులు పూర్తిగా కోలుకునే వరకు వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలని కోరారు.

ఘటన సమయంలో బాధితులకు ఉచిత వైద్యం అందిస్తామని జిల్లా కలెక్టర్, మంత్రులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం ఆస్పత్రి యాజమాన్యం చిన్నారులను డిశ్చార్జ్ చేయాలని, ఇకపై ఖర్చులు కుటుంబాలే భరించాలని ఒత్తిడి చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికే చిన్నారి రుహానియా వైద్యం కోసం కుటుంబం సుమారు రూ.4 లక్షలు ఖర్చు చేసిందని తెలిపారు.

కల్తీ పాల ఘటనలో 16 మంది మరణించినప్పటికీ నాలుగు నెలలు గడిచినా పాలలో ఏమి కలిసిందో ప్రభుత్వం వెల్లడించలేదని విమర్శించారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని, అవసరమైతే న్యాయపోరాటం కూడా చేస్తామని స్పష్టం చేశారు.

చిన్నారుల వైద్య ఖర్చులను రీయింబర్స్ చేయడంతో పాటు భవిష్యత్తు వైద్యం కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని మార్గాని భరత్ డిమాండ్ చేశారు.




## సమస్యలు త్వరితగతిన పరిష్కారానికి కృషి

### జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్

**రాజమహేంద్రవరం, జయజయహే బ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక “పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)” కార్యక్రమాన్ని సోమవారం తూర్పుగోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (లా అండ్ ఆర్డర్) ఏ.వి. సుబ్బరాజు కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులను స్వయంగా కలిసిన అదనపు ఎస్పీ వారి సమస్యలు, ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చట్ట పరిధిలో సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి మొత్తం 40 ఫిర్యాదులు అందాయి. వీటిలో సివిల్ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత కేసులు, కొట్లాటలు, ఇతర న్యాయపరమైన సమస్యలకు సంబంధించిన వినతులు ఉన్నాయి. ప్రతి ఫిర్యాదును పరిశీలించి తగిన చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పీజీఆర్ఎస్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.



## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

**రాజమహేంద్రవరం, జయజయహే బ్యూరో:**

రాజమహేంద్రవరం నగర అభివృద్ధి పనులు, పెండింగ్ ప్రాజెక్టుల పురోగతిపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు సోమవారం నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనాతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

తారకరామనగర్ ప్రాంతంలో చాలాకాలంగా కొనసాగుతున్న ప్రధాన డ్రైనేజీ సమస్యపై విస్తృతంగా చర్చించారు. ఆ ప్రాంతంలో నిర్మించాల్సిన మేజర్ డ్రైన్ పనులను వేగవంతం చేయడానికి సంబంధిత శాఖల మధ్య సమన్వయం అవసరమని సూచించారు. ముఖ్యంగా నేషనల్ హైవే అథారిటీ, ఓఎన్‌జీసీ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పరస్పర సహకారంతో పనులను ముందుకు తీసుకెళ్లాలని అభిప్రాయపడ్డారు.

రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని నగరంలో చేపట్టాల్సిన మౌలిక వసతుల అభివృద్ధి పనులు, వాటి ఆర్థిక ఆమోదాలు, నిధుల కేటాయింపులు, అమలు పురోగతిపై కూడా సమీక్షించారు. పుష్కరాలకు ముందుగానే అన్ని పనులను పూర్తి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

ఈ నెల 10న జరగనున్న వీఎల్‌పురం ఇండోర్ స్టేడియం శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాట్లపై కూడా చర్చించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో ముందుకు సాగాలని నాయకులు అధికారులను కోరారు.ఈ సమావేశంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.




## ప్రజా సేవే పరమావధి:

### మంత్రి కందుల దుర్గేష్....

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి :**

నిడదవోలు పట్టణంలోని గణేష్ చౌక్‌లో మానవత నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతిరోజూ నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేసి, మండుతున్న ఎండల్లో దాహార్తిని తీర్చేందుకు నిర్వహిస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా భావించి నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మానవత సంస్థ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.వేసవిలో ప్రజలకు ఉపశమనం కలిగించే ఉచిత మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని మంత్రి అన్నారు. సమాజంలో సేవా భావాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## తైక్వాండో పోటీల్లో సుంకు శాండిల్య మౌళికు బంగారు పతకం

### ప్రతిభకు పురస్కారం టెక్కలి వాసుల ప్రశంసలు

**టెక్కలి జూన్ 8 జయ జయహే**

క్రీడలు మానసిక ఉత్సాహం , ఆరోగ్యం, కనబరిచి బాలల భవిష్యత్తును ప్రగతి పథంలో తీసుకు వెళ్ళేందుకు చదువుతో పాటు ఎంతగానో ఉత్సాహాశీ అందిస్తాయి . శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండల కేంద్రంలో ఓక్లాండ్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న సుంకు శాండిల్య మౌళి శ్రీకాకుళంలో వైయస్సార్ కళ్యాణ మండపంలో జరిగిన తైక్వాండో లీగ్ 2026 పోటీల్లో అండర్ 50 కేజీల విభాగంలో తనదైన ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించి విజేతగా నిలిచాడు. కడప లో యూత్ అసోసియేషన్ సారథ్యంలో జరిగిన నేషనల్ తైక్వాండో పోటీల్లో బ్రో శీ జ్ మోడల్ సర్టిఫికెట్ సాధించినట్లు శిక్షకుడు జగదీష్ తెలిపారు. బాలలకు చిన్నతనంలోనే వారికి నచ్చిన క్రీడ లు, సమగ్ర చదువులు వైపు ప్రోత్సాహం అందిస్తే తగిన ఫలితాలను సాధిస్తారని శాండిల్య మౌళి నిరూపించాడని పలువురు ప్రశంసిస్తున్నారు, తైక్వాండో క్రీడలో తమ కుమారుడు మౌళి బంగారు పతకం సాధించడం హ ర్షదాయకమని తల్లిదండ్రులు సుంకు ఢిల్లీ శ్వరరావు , మణి ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల చదువులు, క్రీడల్లో చక్కని ప్రతిభ కనబరుస్తున్న శాండిల్య మౌళి కు తాతయ్య నాన్నమ్మ సుంకు గోపీనాథ్, చిన్నమ్మ డు, స్థానికులు, బంధువులు స్నేహితులు అభినందనలు తెలిపారు.




## గోదావరి పుష్కరాలకు వసతి ప్రణాళిక సిద్ధం చేయాలి

### కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, జయజయహే బ్యూరో:**

గోదావరి పుష్కరాలు--2027 సందర్భంగా జిల్లాకు భారీ సంఖ్యలో వచ్చే భక్తులు, అధికారులు, సేవా సిబ్బందికి అవసరమైన వసతి సౌకర్యాల కల్పన కోసం ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం బొమ్మూరులోని కలెక్టరేట్‌లో తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, పాఠశాలలు, కళాశాలలు, కళ్యాణ మండపాలు, సత్రాలు, కమ్యూనిటీ హాళ్లు, ఖాళీ స్థలాలను గుర్తించి వాటి సామర్థ్యం, మౌలిక సదుపాయాలు, రవాణా సౌకర్యాలపై సమగ్ర సమాచారం సేకరించాలని సూచించారు. పుష్కర ఘాట్లకు 500 మీటర్లు, ఒకటి, రెండు కిలోమీటర్ల పరిధిలో ఉన్న భవనాలు, వసతి కేంద్రాలు, పార్కింగ్ స్థలాల వివరాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాకు వచ్చే భక్తులు, వాహనాల సంఖ్యపై అంచనాలు రూపొందించి వాటి ఆధారంగా వసతి అవసరాలను విశ్లేషించాలని పేర్కొన్నారు. రాజమహేంద్రవరం నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా వసతి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పుష్కర ఘాట్లకు ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఫంక్షన్ హాళ్లు, లాడ్జీలు, అతిథి గృహాల వివరాలతో సమగ్ర డేటాబేస్ రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తదితరులు పాల్గొన్నారు.




### ఓ ఉత్పత్తి అభివృద్ధి

# అమృత్ భారత్ ఆశయం

**ఏపీలో ఏ బిఎస్ఎస్‌తో 73 రైల్వే స్టేషన్లు ఆధునీకరణ**

**స్థానిక జన జీవన నాణ్యత మెరుగుదలకు కృషి**

**టెక్కలి జూన్ 8 జయ జయహే**

దేశంలో అమృత భారత్ స్టేషన్ పథకం ద్వారా మారుమూల రైల్వే స్టేషన్ లను ఆధునీకరించి స్థానికంగా నాణ్యమైన ప్రజా జీవన విధానాన్ని రూపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమృత భారత్ రైల్వే స్టేషన్ల పథకం తీసుకువచ్చింది, ఒక ఉత్పత్తి స్థానిక సుస్థిర అభివృద్ధి అమృత్ భారత్ ఆశయాన్ని క్షేత్రస్థాయిలో రైల్వేస్టేషన్లో అభివృద్ధిపరిచి సమగ్రమైన సేవలు అందించేందుకు కృషి జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ లోని ఏ బి ఎస్ ఎస్ ద్వారా 73 రైల్వే స్టేషన్ తో పాటు శ్రీకాకుళం జిల్లాలోని ఈ కో ఆర్ తీరం లో ఉన్న నౌపడా జంక్షన్ రైల్వే స్టేషన్ ను పూర్తిస్థాయి ఆధునికరణకు అమృత్ భారత్ స్టేషన్ స్కీం క్రింద 17 కోట్ల రూపాయల వ్యయం తో శరవేగంగా ఆధునీకరణ పనులు, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. నౌపడా జంక్షన్ నుంచి 90 కిలోమీటర్ల దూరం లోని గుణుపూర్ కు బ్రాడ్ గేజ్ లైన్ రైలు ప్రయాణించి ఆంధ్ర, ఒడిస్సా ,ఛత్తీస్గడ్ ప్రజలకు రవాణా ప్రయాణ సేవలు నిత్యం అందిస్తుంది.

భవిష్యత్తులో నౌపడ రైల్వే స్టేషన్ ప్రముఖ వాణిజ్య కేంద్రంగా వెలగనుంది, సమీపంలోనే సంతబొమ్మాళి మండలం మూలపేట గ్రీన్ పోర్ట్ నిర్మాణం పూర్తయి ప్రారంభిస్తే అటు సముద్రమార్గం, ఇటు రైల్వే రవాణా సౌకర్యంతో దేశంలోనే ప్రముఖ స్థానంలో నౌపడా రైల్వే జంక్షన్ ప్రాధాన్యత పొందుతుందని రైల్వే వర్గాలు, స్థానికులు, భావిస్తున్నారు.

అమృతభారత్ పథకం ద్వారా దేశంలో 1275 రైల్వే స్టేషన్ లు ప్రగతి సాధించేందుకు నిర్మాణంలో ఉన్నాయి, శ్రీకాకుళం జిల్లాలో పలాస రైల్వే స్టేషన్ కు 24 కోట్లు, ఆమదాలవలస రైల్వే స్టేషన్ కు 24 కోట్లు తో యుద్ధ ప్రాతపదికన నిర్మాణాలు జరుగుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్లో అనకాపల్లి, అరకు, ఆదోని, అనంతపురంలో, అనపర్తి, బాపట్ల, భీమవరం టౌన్, బొబ్బిలి జంక్షన్, చీపురుపల్లి, చీరాల, చిత్తూరు, ధర్మవరం, కుంభం ,కడప, ఎల్లమ్మ దొనకొండ, ఈ దువ్వెన, గుడివాడ, ఈ గూటి, గూడూరు, గుణదల, గుంటూరు, రైల్వేస్టేషనులు పూర్తిస్థాయి నిర్మాణాలు జరుగుతున్నాయి. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల పథకం ద్వారా దేశంలో రూ 2,051 కోట్ల రూపాయలతో బహుళ రవాణా మార్గాల అనుసంధానం పార్కింగ్ వ్యవస్థ జోన్లు , అన్ని వర్గాల ప్రజల రవాణాకు తగిన సౌకర్యాలు,ఆధునిక సదుపాయాలు, వికలాంగులకు ప్రత్యేక ర్యాంపులు సౌకర్యాలు ఏర్పాటుతో ప్రజలకు అందుబాటులో రైల్వే సేవలు అందించేందుకు శరవేగంతో సిద్ధం కావడంతో పలువురు హ ర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పారాక్వాట్: పచ్చని పొలాల్లో మృత్యుపాశం..

# విరుగుడు లేని విషానికి నిషేధం ఎప్పుడు?

### గడ్డి మందు కాదు.. ప్రాణాలను హరించే కాలకూట విషం!

**గర్లదిన్నె జూన్ 7 :**

**రైతన్న కష్టంతో పచ్చగా కళకళలాడాల్సిన పొలాలు, నేడు ఒక భయంకరమైన విషపు నీడలో చిక్కుకున్నాయి. కలుపు మొక్కలను చంపడానికి వాడే పారాక్వాట్ అనే రసాయనం, కేవలం గడ్డిని మాత్రమే కాదు.. రైతన్నల ప్రాణాలను కూడా నిశ్శబ్దంగా బలి తీసుకుంటోంది.**

**పొలాల్లో కొట్టే ఈ మందు, నేడు పల్లెటూరి ప్రాణాలకు ఒక ఉరితాడులా మారుతోంది. ఈ విషానికి విరుగుడు లేకపోవడం వల్ల, క్షణికావేశంలో దీనిని తాగిన వారు ప్రాణాలు కాపాడుకోలేక నరకయాతన అనుభవిస్తున్నారు. 70 దేశాలు ఇప్పటికే దీనిని తరిమికొట్టినా, మన దగ్గర ఇంకా విచ్చలవిడిగా అమ్ముతుండటం విచారకరం.**

**క్షణికావేశం.. ఆపై మృత్యువుతో పోరాటం**

గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపాటి మనస్పర్థలు, అప్పుల బాధ లేదా కుటుంబ కలహాలు.. కారణం ఏదైనా కావచ్చు, క్షణికావేశంలో రైతు చేతికి చిక్కేది పొలంలో ఉండే ఈ గడ్డి మందే.

నిస్సహాయత : "నన్ను కాపాడండి.. నా పిల్లలు ఏమైపోతారు?" అని బాధితులు ఆసుపత్రిలో వేడుకుంటున్నా, వైద్యులు సైతం ఏమీ చేయలేని పరిస్థితి.

విరుగుడు లేదు : ప్రపంచవ్యాప్తంగా ఈ విషానికి ఇప్పటికీ సరైన విరుగుడు కనుగొనబడలేదు. ఇది శరీరంలోకి వెళ్ళిందంటే మరణ శాసనం రాసుకున్నట్టే.

**ఊపిరిని బంధించే కర్కశత్వం**

పారాక్వాట్ శరీరంలోకి ప్రవేశించాక అత్యంత క్రూరంగా ప్రవర్తిస్తుంది:

పల్మనరీ ఫైబ్రోసిస్ : ఊపిరితిత్తుల కణజాలాన్ని రాయిలా గట్టిపడేలా చేస్తుంది. బాధితుడు స్పృహలో ఉన్నా, గాలి పీల్చుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతూ ప్రాణాలు వదులుతాడు.

అవయవాల వైఫల్యం: ఊపిరితిత్తులతో పాటు కిడ్నీలు, కాలేయం క్రమంగా కుప్పకూలుతాయి.

నరకయాతన: ఈ విష ప్రభావం వల్ల మనిషి వెంటనే




చనిపోడు; రోజులు లేదా వారాల పాటు నరకాన్ని అనుభవిస్తూ మృత్యువు వైపు సాగుతాడు.

**ప్రపంచం వద్దన్నా.. మనకెందుకు ఈ మొండితనం?**

ఈ రసాయనం యొక్క తీవ్రతను గుర్తించి బ్రిటన్, స్విట్జర్లాండ్, చైనా, యూరోపియన్ యూనియన్ సహా సుమారు 70కి పైగా దేశాలు దీనిని పూర్తిగా నిషేధించాయి.

మన దేశంలో కొన్ని పంటలకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, పత్తి, మిర్చి, మక్కజొన్న వంటి పంటల్లో విచ్చలవిడిగా వాడుతున్నారు.

లైసెన్సు నిబంధనలు ఉన్నా, క్షేత్రస్థాయిలో నియంత్రణ లేకపోవడంతో ఇది కిరాణా కొట్టులో వస్తువులా సులభంగా లభిస్తోంది.

**నేలతల్లికి కూడా తీరని నష్టం**

ఇది కేవలం మనుషులకే కాదు, పర్యావరణానికి కూడా గొడ్డలి పెట్టు:

జీవవైవిధ్యం: భూమిలో మేలు చేసే వానపాములు, సూక్ష్మజీవులను నాశనం చేస్తుంది.

కలుషితం: వర్షపు నీటితో కలిసి బావులు, చెరువుల్లోకి చేరి నీటి వనరులను విషతుల్యం చేస్తోంది.

ఆహార భద్రత: పంటల ద్వారా ఈ రసాయన అవశేషాలు మనం తినే ఆహారంలోకి చేరి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి.

**పరిష్కారం దిశగా అడుగులు**

కలుపు నియంత్రణకు పారాక్వాట్ ఒక్కటే మార్గం కాదు. సురక్షితమైన ప్రత్యామ్నాయాలు ఉన్నాయి:

కలుపు తీసే చిన్నపాటి యాంత్రిక పరికరాలు .

మల్చింగ్ పద్ధతులు మరియు అంతర పంటల సాగు.

సహజ సిద్ధమైన కలుపు నివారణ పద్ధతులు.

**నియంత్రణ కాదు.. నిషేధమే శరణ్యం!**

తెలంగాణ ప్రభుత్వం పారాక్వాట్ విక్రయాలపై ఇటీవల కొన్ని ఆంక్షలు విధించినప్పటికీ, క్షేత్రస్థాయిలో అవి కేవలం కాగితాలకే పరిమితం కాకూడదు. కేవలం 'నియంత్రణ' తో సరిపెట్టుకుంటే చాలదు, 70 దేశాలు ఇప్పటికే తరిమికొట్టిన ఈ కాలకూట విషంపై 'సంపూర్ణ నిషేధం' విధించడమే సబబు.

కఠిన చర్యలు: వ్యవసాయ అధికారుల రాతపూర్వక అనుమతి (లేనిదే ఏ ఒక్క లీటరు మందు కూడా విక్రయించకుండా విక్రయ కేంద్రాలపై ఉక్కుపాదం మోపాలి.

ప్రత్యామ్నాయ సాగు: గడ్డి మందుపై ఆధారపడకుండా, కలుపు నివారణకు వాడే యాంత్రిక పరికరాలపై రైతులకు భారీగా సబ్సిడీలు అందించి ప్రోత్సహించాలి.

అవగాహన కల్పించాలి: ఈ రసాయనం వల్ల కలిగే ప్రాణాపాయంపై గ్రామస్థాయిలో రైతులకు, వారి కుటుంబాలకు విస్తృత అవగాహన కల్పించాలి.

పారాక్వాట్ రహిత సమాజాన్ని నిర్మించుకోవడం ద్వారానే మన అన్నదాతను, నేలతల్లిని కాపాడుకోగలం. ప్రభుత్వం ఇకనైనా మేల్కొని,

నియంత్రణల నుంచి నిషేధం దిశగా అడుగులు వేయాలి!

**-డా. ఆర్ఎస్ఎస్**
**స్వతంత్ర శాస్త్రవేత్త**
**రామిశెట్టి శివశంకర్,**
**చైర్మన్, డా. ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్.**



# జీవ వైవిధ్య సంరక్షణకు పటిష్ట ప్రణాళికలు

**(సి.హెచ్.ప్రతాప్)**

**భూమిపై జీవజాలం సమతుల్యంగా కొనసాగేందుకు జీవ వైవిధ్యం అత్యంత ముఖ్యమైన ఆధారం. అడవులు, పక్షులు, జంతువులు, జలచరాలు, సూక్ష్మజీవులు, ఔషధ మొక్కలు వంటి ప్రకృతి సంపదల సమాహారమే జీవ వైవిధ్యం. ఇది ప్రకృతి చక్రాన్ని సమర్థంగా నడిపిస్తూ మానవ జీవితానికి ఆహారం, ఔషధం, వాతావరణ సమతుల్యత, నీటి సంరక్షణ వంటి అనేక వరాలను అందిస్తోంది. కానీ ఆధునిక కాలంలో పెరుగుతున్న కాలుష్యం, అడవుల నరికివేత, పట్టణీకరణ, వాతావరణ మార్పులు, రసాయనాల అధిక వినియోగం కారణంగా జీవ వైవిధ్యం తీవ్ర ముప్పును ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితుల్లో జీవ వైవిధ్య సంరక్షణకు పటిష్ట ప్రణాళికలు అమలు చేయడం అత్యవసరమైంది.**



అడవుల పరిరక్షణ జీవ వైవిధ్య సంరక్షణలో ప్రధాన అంశం. అడవులు అనేక జీవులకు నివాసస్థలాలు. అడవుల నాశనం వలన జంతువులు, పక్షులు తమ సహజ వాతావరణాన్ని కోల్పోతున్నాయి. అందువల్ల అటవీ విస్తీర్ణాన్ని పెంచే కార్యక్రమాలను వేగవంతం చేయాలి. విస్తృత స్థాయిలో మొక్కల నాటకం చేపట్టి వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అడవుల అక్రమ నరికివేతపై కఠిన చర్యలు తీసుకోవాలి.

అంతరించిపోతున్న జాతులను రక్షించడం కూడా కీలక బాధ్యత. పులులు, ఏనుగులు, గద్దలు, సముద్ర తాబేళ్లు వంటి అనేక జీవులు మానవ చర్యల కారణంగా ప్రమాదంలో పడుతున్నాయి. వీటి సంరక్షణ కోసం ప్రత్యేక అభయారణ్యాలు, జాతీయ ఉద్యానవనాలు, జీవ వైవిధ్య పార్కులు ఏర్పాటు చేయాలి. వేటను పూర్తిగా నియంత్రించి, వన్యప్రాణి చట్టాలను కఠినంగా అమలు చేయాలి.

వ్యవసాయ రంగంలో సేంద్రియ విధానాలను ప్రోత్సహించడం ద్వారా జీవ వైవిధ్యాన్ని కాపాడవచ్చు. రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం నేలలోని సూక్ష్మజీవులను నాశనం చేస్తోంది. దీని ప్రభావం పంటలపై మాత్రమే కాకుండా పర్యావరణ సమతుల్యతపై కూడా పడుతోంది. సేంద్రియ వ్యవసాయం, సహజ వ్యవసాయ పద్ధతులు రైతులకు ప్రోత్సాహకరంగా మారితే ప్రకృతి సంపద రక్షణ సాధ్యమవుతుంది.

జల వనరుల సంరక్షణ కూడా జీవ వైవిధ్యానికి అత్యంత అవసరం. నదులు, చెరువులు, సముద్రాలు అనేక జీవరాశులకు ఆధారం. పరిశ్రమల వ్యర్థాలు, ప్లాస్టిక్ కాలుష్యం, రసాయన మలినాలు జలచరాల మనుగడను ప్రమాదంలోకి నెడుతున్నాయి. నీటి కాలుష్య నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో అవగాహన పెంచాలి.

పర్యావరణ విద్యకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా జీవ వైవిధ్య సంరక్షణపై సమాజంలో బాధ్యతాభావం పెరుగుతుంది. పాఠశాల స్థాయి నుంచే ప్రకృతి పరిరక్షణ విలువలను బోధించాలి. యువత, స్వచ్ఛంద సంస్థలు, గ్రామ సంఘాలు కలిసి సంరక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటే మంచి ఫలితాలు సాధ్యమవుతాయి.

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి జీవ వైవిధ్య పరిరక్షణను మరింత సమర్థంగా అమలు చేయవచ్చు. ఉపగ్రహ పర్యవేక్షణ, డిజిటల్ సమాచార వ్యవస్థలు, వాతావరణ అంచనాల ద్వారా ప్రమాద ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టవచ్చు. ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే జీవ వైవిధ్య రక్షణ మరింత బలపడుతుంది.

ప్రకృతి పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. ప్రతి వ్యక్తి తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. జీవ వైవిధ్యం కాపాడబడితేనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించగలం. ప్రకృతి సంపదను సంరక్షించడం మానవజాతి ఉనికిని రక్షించడమే.



# రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**సీఐఐ జోనల్ కౌన్సిల్లో వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్ భరత్**

**విశాఖపట్నం, జూన్ 8, జయ జయహే**

విశాఖపట్నంలోని గ్రాండ్ బే హోటల్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో సోమవారం తొలి విశాఖ జోనల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ తేజ్ భరత్ పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 974 కిలోమీటర్ల తీరప్రాంతం, అంతర్జాతీయ ప్రమాణాల నౌకాశ్రయాలు, పారిశ్రామిక కారిడార్లు మరియు పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలతో దేశంలోనే ప్రముఖ పారిశ్రామిక, ఎగుమతి ఆధారిత ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందేందుకు విశేష అవకాశాలు కలిగి ఉందన్నారు. . విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధికి వీఎంఆర్‌డీఏ సమగ్ర భూ వినియోగ ప్రణాళికలు, పారిశ్రామిక మరియు లాజిస్టిక్స్ కారిడార్లు, పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ, సుస్థిర రవాణా వ్యవస్థల అభివృద్ధి, పోర్టు ఆధారిత ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను ప్రాధాన్యతగా అమలు చేస్తోందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తయారీ రంగం, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, ఔషధ తయారీ, పునరుత్పాదక ఇంధన వనరులు, గ్రీన్ హైడ్రోజన్, సముద్ర ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. పారిశ్రామిక కారిడార్లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక క్లస్టర్లు మరియు డిజిటల్ మౌలిక సదుపాయాలు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదక శక్తులుగా నిలుస్తున్నాయని తెలిపారు. తీర ప్రాంత అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను సాధించే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలు ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని కొత్త అవకాశాలను అందిస్తున్నాయని, ముఖ్యంగా పోర్టు ఆధారిత పరిశ్రమలు, తీర ప్రాంత పర్యాటకం, సముద్ర మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, బ్లూ ఎకానమీ తదితర కార్యక్రమాల విస్తరణకు దోహద పడుతున్నాయని అన్నారు. పెట్టుబడులను ఆకర్షించడం మాత్రమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాల సృష్టి, ఎగుమతుల పెరుగుదల, సుస్థిర ఆర్థికాభివృద్ధి లక్ష్యాల సాధనకు సమగ్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములు కావాలని పరిశ్రమల ప్రతినిధులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐఐ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన మాజీ మంత్రులు

**చోడవరం జూన్ 8 జయ జయహే**



చోడవరం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో సోమవారం మాడుగుల చోడవరం నియోజకవర్గాల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. రెండు నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున కార్యక్రమం నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు పాల్గొని రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలన వైఫల్యాలను తీవ్రంగా ఎండగట్టారు. రెండేళ్లు పూర్తి చేసుకున్న కూటమిపాలన అసమర్ధత దౌర్జన్యకాండలపై విస్తృత చర్చ జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో కుటుంబాలకు తిండి పెడుతున్న చోడవరం షుగర్ ఫ్యాక్టరీ మళ్లీ తెరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం తక్షణమే కళ్ళు తెరచి చెరుకు రైతులను ఆదుకోవాలని, రాష్ట్రంలో జరుగుతున్న జరిపిస్తున్న వైఎస్సార్సీపీ నాయకులపై దౌర్జన్యాలను హత్యాకాండములను అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రెడ్ బుక్ రాజ్యాంగాన్ని వెంటనే ఆపాలన్నారు. అలాగే మహిళపై జరుగుతున్న అకృత్యాలను, అశ్లీల వ్యవహారాలను మానుకోవాలని హెచ్చరించారు. ప్రతీకారాలు పక్కనపెట్టి రాష్ట్ర అభివృద్ధి పై దృష్టి సాధించాలని హితవు పలికారు. అలాగే త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలలో రాజీలేని పద్ధతులో ఎలక్షన్ జరగాలని కార్యకర్తలకు సూచించారు.ఏ గ్రామంలో కూడా ఎగ్రగ్రీవం కాకుండా చూసుకోవాలని,పోటీలో పాల్గొనే నాయకులు అందరికీ అన్ని విధాల తోడుంటామని ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండి నిలుపుస్తామని కార్యకర్తలకు నాయకులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చోడవరం, మాడుగుల నియోజకవర్గ పరిధిలోగల జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు వివిధ హోదాల గల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకుముందు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను వారు తిలకించారు.



## టైప్ ఫోర్ కేజీబీవీలో దరఖాస్తు స్వీకరణ

**మాడుగుల జూన్ 8 జయ జయహే**

మాడుగుల బాలికొన్నత పాఠశాల ఆవరణలో ఉన్న టైప్ 4 కేజీబీవీ (బాలికల వసతిగృహం) లో ఈ విద్య సంవత్సరం నుంచి అడ్మిషన్స్ తీసుకుంటామని ఎంఈఓ లు ఈశ్వరరావు, దేవుడమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హిమబిందు సోమవారం తెలిపారు. ఈ వసతి గృహంలో ఎనిమిదో తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే బాలికలకు ప్రవేశం కలదన్నారు. కాబట్టి ఆసక్తిగల బాలికలందరూ తమ పాఠశాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8179 11 69 36 నెంబర్ను గాని,పాఠశాల పనివేళలలో గానీ సంప్రదించ వలసినదిగా విజ్ఞప్తి చేశారు.



## ఆక్రమాలకు గురవుతున్న స్మశాన వాటిక, గ్రామకంఠం భూములు

**మాడుగుల జూన్ 8 జయ జయహే**

**ఆక్రమణకు గురవుతున్న తమ గ్రామ స్మశాన వాటిక, గ్రామ కంట భూములను రక్షించి తమకు న్యాయం చేయాలని మాడుగుల పంచాయతీ పరిధిలోగల రామచంద్రపురం గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మేరకు సోమవారం వారు మాడుగుల పట్టణ పార్టీ అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తహసిల్దార్ని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులైన ఒంద్రు మోదకొండ, కొండలరావు, టి బాలు, బి అప్పారావు వి మహాలక్ష్మి నాయుడు తదితరులు మాట్లాడుతూ తరతరాలుగా తమ గ్రామస్తులు వినియోగించుకుంటున్న స్మశాన వాటిక భూమిని, గ్రామ కంటానికి చెందిన భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించి జెసిబి లతో చదును చేస్తున్నారని చెప్పారు. ఇందువల్ల రానున్న రోజుల్లో ఇబ్బందులు ఎదురవుతాయని కాబట్టి తమ గ్రామానికి చెందిన గ్రామ కంఠం, స్మశాన వాటిక భూములను ఆక్రమణల నుంచి తొలగించి తమకు అప్పగించాలని కోరారు.**



## అన్యాక్రాంతమైన అమ్మవారి భూములు పరిశీలించిన ఎండోమెంట్ ఈవో కిరణ్మయి

**చోడవరం మే 28 జయ జయహే**

చోడవరం గ్రామ దేవతలైన మరిడిమాంబ మావుళ్ళమ్మ దుర్గాలమ్మ పరదేశమ్మ ముత్యాలమ్మ పసర మారమ్మ అమ్మవార్లకు చెందిన భూమి ఆక్రమణకు గురైందని వాటిని తిరిగే ఆలయాల చెందేటట్టు చర్యలు చేపట్టాలని స్థానికులైన గూనూరు సూర్యనారాయణ, గూనూరు పెద్ద అచ్చిబాబు, గూనూరు సత్యనారాయణ, సింగంపల్లి రమేష్, చోడవరం సొసైటీ అధ్యక్షులు గూనూరు మూలునాయుడు తదితరులు శుక్రవారం చోడవరంలో జరిగిన ఒక నెల ఒక నియోజకవర్గం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ ఈవో కిరణ్మయి సోమవారం ఆ భూములను పరిశీలించారు. అమ్మవారి భూమి అమ్మవారికి చెందాలని కోరారు. ఈ సందర్భంగా వివరాలు అందజేస్తూ ఈ ఆలయాలకు అప్పటి విజయనగరం సంస్థానం రాజవంశీయులు ధూప దీప నైవేద్యాలకు, ఆలయ నిర్వహణకు ఘటాల మాన్యం పేరుతో సుమారు మూడు ఎకరాలు విరాళంగా అందించారన్నారు. వాటిలో వాటిలో పాత సర్వే నెంబర్ 173/7సి 263/4లో 2.73. ఎకరాలు, అలాగే 263/5 లో 28 సెంట్లు కలిసి 3.01 ఎకరాలు భూ వసతి ఉందన్నారు., అయితే ఈ దేవతలకు స్థానికులైన బొబ్బిలి అప్పన్న కొన్నాళ్ళు, బొబ్బిలి దాలమ్మ కొన్నాళ్లు అమ్మవారికి సేవ చేసుకుంటూ మాన్యం సాగు చేసుకుని వారిని చెప్పారు. అయితే తదుపరి బొబ్బిలి సింహాచలం అనే వ్యక్తి కూడా అమ్మవారి సేవ చేసుకుంటూ భూమి సాగు చేసుకుంటున్నాడని, ఈ నేపథ్యంలో సింహాచలం వయసు మల్లడంతో అమ్మవారికి సేవలు చేసుకోలేకపోయాడని తెలిపారు. అయితే అతడు ఈ అమ్మవారి మాన్యాన్ని దుర్బుద్ధితో రికార్డులు మార్పు చేసి వేరొకరి పేరు మీద రిజిస్టర్ చేశారని పేర్కొన్నారు. కాబట్టి అక్రమ రిజిస్ట్రేషన్ రోజుపరిచి యధావిధిగా ఆ భూములను ఆలయాలకు చెందిన ధర్మకర్తలకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.



## ప్రారంభమైన యోగ డే శిక్షణ తరగతులు

**మాడుగుల జూన్ 8, జయ జయహే**

ఈనెల 21న యోగా డే సందర్భంగా మాడుగుల మండలశీలో సోమవారం నుండి సచివాలయ ఉద్యోగులకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఒకొక్క సచివాలయము నుండి 17 మంది ట్రైనర్లను లను సచివాలయ సిబ్బంది, గ్రామ స్థాయి సిబ్బంది నుండి ఎంపిక చేసి ఈనెల 8 నుండి 12 వరకూ మాడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ ఇస్తున్నట్టు ఎండిఓ కే అప్పారావు తెలిపారు.ఉదయం 7 గంటల నుండి 8 వరకూ వీరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వీరంతాసచివాలయ స్థాయిలో ఈనెల 9 నుండి 17 వరకు గ్రామస్థులకు శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు పాచిలి అప్పారావు, ఎండిఓకే అప్పారావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ సన్యాసిరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీఓ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ డే

### 17 అర్జీలు స్వీకరణ..

**కొయ్యురు : (జయ జయహే )న్యూస్ జూన్ 09.**

అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీఓ కార్యాలయం, కొయ్యూరు నందు సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులందరూ ఉదయం 10:30 గంటలకు హాజరయ్యారు. ప్రజల నుండి మొత్తం 17 అర్జీలు స్వీకరించడం జరిగింది.ఏం ఆర్ ఓ కార్యాలయం 8 అర్జీలు,

హౌసింగ్ శాఖ 2 అర్జీలు,

సర్వే శాఖ 2 అర్జీలు,

ఎలక్ట్రికల్, సివిల్ సప్లై, పోలీస్, పంచాయతీ రాజ్ ఒక్కొక్క అర్జీ లు వచ్చాయన్నారు.

వెబ్‌ల్యాండ్ కరెక్షన్లు, ఈ-పాస్‌బుక్, స్టడీ సర్టిఫికెట్, హౌస్ సైట్ పొజిషన్ సర్టిఫికెట్లకు సంబంధించిన సమస్యలను ప్రజలు తెలియజేశారు.స్వీకరించిన అర్జీలన్నింటినీ సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి, నిబంధనల మేరకు 15 రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి సోమవారం ఉ.10:30 నుండి మ.1:00 వరకు ఎంపీడీఓ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ కొనసాగుతుందని తెలిపారు.





## కాకినాడ కింగ్స్ జెర్సీ ఆవిష్కరించిన గంటా

**విశాఖపట్నం, జూన్ 8: (జయ జయహే)**

ఆంధ్ర ప్రీమియం లీగ్ (ఏపీఎల్)లో పాల్గొనున్న కాకినాడ కింగ్స్ జెర్సీని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవీపీ కాలనీ క్యాంప్ ఆఫీస్ లో సోమవారం ఆవిష్కరించారు. మధురవాడ ఏసీఏ - వీడీసీఏ స్టేడియంలో ఈనెల 9న ప్రారంభం కానున్న ఏపీఎల్ 30 వ తేదీన మంగళగిరిలో జరిగే ఫైనల్ మ్యాచ్ తో ముగియనున్న విషయం తెలిసిందే. విశాఖ, కడప, మంగళగిరి వేదికగా మొత్తం 7 టీంలు పాల్గొంటున్నాయి. కాకినాడ కింగ్స్ ఆటగాళ్లు ఏపీఎల్ లో ప్రతిభ కనబరిచి టైటిల్ సాధించాలని గంటా ఆకాంక్షించారు. కాకినాడ కింగ్స్ యజమాని యజమాని శరత్, సీఈఓ సుమేద్ యడవల్లి పాల్గొన్నారు.

## డాక్టర్ దండు బోయిన సుజాతకు ఘన సత్కారం

**రాజమహేంద్రవరం, జయజయహే బ్యూరో:**



రాజమహేంద్రవరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వేదికగా చైతన్య పౌరసత్వ పరిషత్, శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, యూనివర్సిటీ చైర్మన్ సత్యనారాయణ రాజు, ఆచార్య పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ మసగు శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి పరిరక్షణకు అంకితమైన ఈ మహాసభల్లో సామాజిక, సాహిత్య, సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందించిన కడియం మండలం బుర్రిలంక గ్రామానికి చెందిన డాక్టర్ దండు బోయిన సుజాతను ప్రతిష్టాత్మక "సేవా భూషణ్" పురస్కారంతో సత్కరించారు. ఆచార్య పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్వర్ణ పతక గ్రహీత అయిన ఆమె వివిధ రంగాల్లో చేసిన సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందజేశారు. మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న డాక్టర్ సుజాతను సభలో ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, సాహితీ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రజాకాంక్ష పత్రిక ఎడిటర్ పి. కృష్ణ, కేతా శ్రీనివాసరావు, యూనివర్సిటీ ప్రతినిధులు, సాహితీవేత్తలు, కళాకారులు పాల్గొన్నారు.

# రైల్వే జోన్ సాధించడంలో బీజేపీదే కీలక పాత్ర


## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్

**విశాఖపట్నం, జూన్ 8, జయ జయహే**

యువమోర్చా నాయకుడిగా ఉన్న సమయం నుండి రైల్వే జోన్ ప్రతిపాదనలు పలుమార్లు రాష్ట్ర బిజెపి నాయకుల ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లి సాధించిన ఘనత బీజేపీదేనని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనివార్యమైన సందర్భంలో కొంతమంది విభజన జరగట్లేదని,విభజన జరగదని, విభజన ఆపుతున్నామని చెప్పిన సందర్భంలో, రాష్ట్ర విభజన తప్పనిసరిగా జరిగి తీరుతుందని కానీ ఆంధ్ర రాష్ట్రానికి న్యాయంగా రావలసినటువంటి నిధులు,హక్కులు, రాష్ట్రానికి కావలసినటువంటి పోలవరం ప్రాజెక్ట్ మరియు రైల్వే జోన్ లాంటి ఇంచుమించుగా వందకు పైన రాష్ట్ర అవసరాల కోసం భారతీయ జనతా పార్టీ అప్పటి యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఆ తర్వాతే ఎన్నికల్లో ఏర్పడినటువంటి ఎన్డీఏ ప్రభుత్వం పలుమార్లు రైల్వే జోన్ విషయమే చర్చించడం జరిగిందని, అప్పటి విశాఖ ఎంపీగా హరిబాబు రైల్వే జోన్ ప్రస్తావన పలుసార్లు కేంద్రానికి



విన్నవించడం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో బండారు దత్తాత్రేయ అప్పటి కేంద్ర మంత్రి సురేష్ ప్రభుని కలవడం జరిగిందని, అలాగే రాజ్యసభ మాజీ సభ్యులు జీవీఎల్ నరసింహారావు జోన్ ప్రకటించిన తర్వాత త్వరగా చర్యలు తీసుకునే విధంగా పలుమార్లు ప్రయత్నాలు చేశారన్నారు. విశాఖ రైల్వే జోన్ కోసం భారతీయ జనతా పార్టీ చేసినట్టుగా ప్రయత్నం మరి ఏ ఒక్కరు చేయలేదని చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పరశు రామరాజు, రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి సుజాత, కోశాధికారి ఎం నాగేంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, పార్వతీపురం జిల్లా ఇన్చార్జి ప్రకాష్ రెడ్డి, శ్రీకాకుళం జిల్లా ఇన్చార్జ్ విజయనందరెడ్డి, ఏలూరు జిల్లా ఇన్చార్జి నరేంద్ర ప్రకాష్ తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 70 ఏళ్ల వృద్ధుడికి క్లిష్టమైన సర్జరీ

### విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వి మన్మధరావు సారధ్యంలో విజయవంతం

**విశాఖపట్నం, జూన్ 8, జయ జయహే :**

సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ వి. మన్మధరావు విమ్స్ నూతనంగా డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించటంతో ఆ విభాగం మరింత పటిష్టంగా మారింది. డాక్టర్ మన్మధరావు సోమవారం 70 ఏళ్ల వృద్ధుడికి సంక్లిష్టమైన లాప్ కోలిసిస్టెక్టమీ సర్జరీను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరల్ సర్జరీ విభాగంలో ప్రస్తుతం ఉన్న డాక్టర్లు రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్నారని రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తనవంతుగా సంక్లిష్టమైన సర్జరీలను చేయటం జరుగుతుందన్నారు.. విమ్స్ ఆస్పత్రి నందు సంక్లిష్టమైన సర్జరీలు చేసేందుకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసుపత్రి వాతావరణం కూడా ఎంతో ప్రశాంతంగా రోగులు వేగంగా కోలుకునే విధంగా ఉందన్నారు.. రోగులు విమ్స్ ఆస్పత్రి నందు వైద్య సేవలను వినియోగించుకొని వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు.. ఈ సర్జరీలో డైరెక్టర్ మన్మధరావు తో పాటు డాక్టర్ శ్రీకాంత్, హరికృష్ణ వైద్య బృందం పాల్గొన్నారు. సంక్లిష్టమైన సర్జరీలు చేయడం ద్వారా విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు జనరల్ సర్జరీ విభాగం మరింత పటిష్టం కానుంది.. ఇప్పటివరకు కేవలం ముగ్గురు అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి డాక్టర్లు సర్జరీలు చేయగా ఇప్పుడు జనరల్ సర్జరీ విభాగంలో ఎంతో అనుభవజ్ఞులైన డాక్టర్ మన్మధరావు అదనంగా చేరడంతో ఆ విభాగం బలోపేతం అయ్యింది.

## మినీ అంగన్వాడీ ఏర్పాటుచేయాలని ఎమ్మెల్యేకు వినతి

**భీమిలి (జయ జయహే)**


రామానాయుడు పేట గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును కలిసి మినీ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందించారు



పిల్లలకు సరైన పోషకాహారం, ప్రాథమిక విద్య అందించేందుకు గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఎంతో అవసరమని ప్రజలు వినతిలో పేర్కొన్నారు.

గ్రామస్తుల సమస్యను సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వినతి పత్రాన్ని పరిశీలించి త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో భీమిలి జనసేన మండలం అధ్యక్షులు నక్కా శ్రీధర్ భీమిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడగల గురునాయుడు బాబూరావు , పాపారావు,గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఏపీఈపీడీసీఎల్ సీఎండీకి 44 వినతులు

**విశాఖపట్నం, జూన్ 8, జయ జయహే**

విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) నిర్వహించిన 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమానికి వినియోగదారుల నుంచి 44 వినతులు అందాయి. విశాఖపట్నంలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వినియోగదారులు వివిధ సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు (ఏజీఎల్), నూతన విద్యుత్ సర్వీసులు, లో-వోల్టేజ్ సమస్యలకు సంబంధించిన వినతులు అధికంగా అందాయి. అధికారులు ఈ వినతులను పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని సంస్థ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి సంబంధిత విభాగాలకు ఆదేశించారు.ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1912కు కాల్ చేయడం, వాట్సాప్ నంబరు 9493681912కు చాట్ చేయడం ద్వారా కూడా తమ విద్యుత్ సమస్యలను తెలియజేసి పరిష్కరించుకోవచ్చని సంస్థ సూచించింది. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ డైరెక్టర్ టి.వి.సూర్యప్రకాశ్, సీజీఎం పి.సాల్మన్ రాజు, జీఎం వి.వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ లైన్‌మెన్లుగా విలీనం చేసిందే కూటమి సర్కార్

- లేకుంటే గ్రేడ్ 2 ఎనర్జీ అసిస్టెంట్లుగానే ఉద్యోగం
- 327 యూనియన్ తప్పుడు ప్రచారాలు మానుకోవాలి
- తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం డిస్కం ప్రెసిడెంట్ నాయుడు

**విశాఖపట్నం , జూన్ 8, జయ జయహే :**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థల్లో గ్రేడ్-2 ఎనర్జీ అసిస్టెంట్లను జూనియర్ లైన్‌మెన్‌లుగా విలీనం చేసిన ఘనత కూటమి సర్కార్‌దేనని తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఏపీఈపీడీసీఎల్ డిస్కం ప్రెసిడెంట్ బి.యమ్. నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అయితే ఈ విలీన నిర్ణయంపై 327 యూనియన్ నాయకులు చేస్తున్న ప్రచారం అత్యంత హాస్యాస్పదంగా ఉందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జూన్ 7న విజయవాడలో జరిగిన జేఎలఎమ్‌ల మీటింగ్‌లో 327 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్.వి.రాఘవరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ విలీనం వెనుక ఐఎన్‌టీయూసీ నాయకులు నీలం



సంజీవరెడ్డి కృషి ఉందనడం కేవలం జూనియర్ లైన్‌మెన్‌లను మభ్యపెట్టడానికేనని విమర్శించారు. గత ఐదేళ్లు వైసిపితో చట్టాపట్టాలేసుకుని తిరిగినప్పుడు నోరెందుకు విప్పలేదని ఆ కార్మిక నేతలను ప్రశ్నించారు. 2019 నుండి 2024 వరకు గత వైసిపి ప్రభుత్వ హయాంలో సచివాలయ ఉద్యోగుల పేరుతో అనాలోచితంగా రిక్రూట్మెంట్ విధానాన్ని తెచ్చినప్పుడు ఈ 327 యూనియన్ నాయకులు ఎందుకు నోరు మెదపలేదన్నారు. ఐదేళ్లపాటు ఆ తప్పుడు విధానాన్ని ప్రశ్నించే ధైర్యం లేక, ఆనాటి ప్రభుత్వంతో చట్టాపట్టాలేసుకుని తిరిగిన నాయకులు, ఈరోజు క్రెడిట్ కోసం ప్రాకులాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. నిజంగా కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన టీడీపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపాల్సింది పోయి, తామేదో సాధించినట్లు 327 యూనియన్ నాయకులు ప్రగల్భాలు పలకడం సరికాదన్నారు. కార్మికులను మభ్యపెడితే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ, జూనియర్ లైన్‌మెన్లు ఎవరూ ఇలాంటి తప్పుడు, స్వార్థపూరిత ప్రచారాలను నమ్మి మోసపోవద్దని పిలుపునిచ్చారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర దిగ్భ్రాంతి

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో చోటుచేసుకున్న ప్రమాదంపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని పేర్కొంటూ, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన కార్మికులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. క్షతగాత్రులకు తక్షణ సహాయం అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లపై చర్యలు తీసుకోవాలి

**కాకినాడ (జయ జయహే)**



రాష్ట్రంలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, జీవో లను పక్కనపెట్టి విద్యార్థుల పై అధిక ఫీజుల భారం మోపుతున్నాయి. ట్యూషన్ ఫీజులతో పాటు వివిధ పేర్లతో అదనపు ఛార్జీలు వసూలు చేయడం వల్ల మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు. అయితే కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి, ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తూ అధిక ఫీజులు వసూలు చేయడం ఆందోళనకర విషయం. ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు అనుగుణంగా మాత్రమే ఫీజులు వసూలు అయ్యేలా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు క్రింది అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నాము: ప్రతి పాఠశాల ఫీజు వివరాలను పారదర్శకంగా తల్లిదండ్రులకు అందుబాటులో ఉంచేలా ఆదేశాలు జారీ చేయాలి. తల్లిదండ్రుల ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ ఏర్పాటు చేయాలి. తల్లిదండ్రులు, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ జీవో ప్రకారం మాత్రమే ఫీజులు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని గౌతు చిన్నా విజ్ఞప్తి చేశారు

## ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ ఆదేశాలు

**కాకినాడ (జయ జయహే)**



కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, మొత్తం 79 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో భూ తగాదాలు 26కుటుంబ కలహాలు 25 మరియు ఇతర విభాగాలకు చెందినవి 28 గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులను ఆదేశిస్తూ, ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే, తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి, తగిన పరిష్కారం చూపాలని, వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను విన్న ఎస్పీ ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి నిబద్ధతతో పని చేస్తున్నారని తెలిపారు




## తెలుగు సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**తెనాలి జయ జయహే న్యూస్:**

గుంటూరు జిల్లా, తెనాలి టౌన్ మన తెలుగు సేవా సమితి ఆధ్వర్యంలో పెనుమర్రు గ్రామానికి చెందిన కొప్పాడి మధు వర్షిని పుట్టినరోజు సందర్బంగా వారి తల్లితండ్రులు కొప్పాడి నాగరాజు శ్రావణి, నాయనమ్మ, తమ్ముడు తన్విష్ సహకారంతో తెనాలి రైల్వే స్టేషన్ పరిసరాలలో నివసించే అభాగ్యులకు, వృద్ధులుకు, నిరాశ్రాయులకు మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా కార్తీక్ ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ కొప్పాడి మధు వర్షిని పుట్టినరోజున కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం చేయడం చాలా మంచి కార్యమని కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు మన తెలుగు సేవా సమితి గ్రూప్ అధ్యక్షులు నాగ నవీన్ కుమార్ గ్రూప్ సభ్యులు సహకారంతో అన్నదానం చేయడం జరిగిందనితెలిపారు

# స్టీల్‌ప్లాంట్‌లో హాట్ మెటల్ ల్యాడిల్స్ పడి 8 మంది సజీవ దహనం









### స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2లో చోటుచేసుకున్న ఘటన

### 7గురికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు

### మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన

### ప్రధాని సహా సీఎం, కేంద్ర రాష్ట్ర మంత్రులు దిగ్భ్రాంతి

**విశాఖపట్నం, జూన్ 8, జయ జయహే :**

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో సోమవారం జరిగిన ఘోర భారీ ప్రమాదంలో 8 మంది సజీవ దహనం కాగా మరో 7గురికి తీవ్ర గాయాలై మృత్యువుతో పోరాడుతున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయని వైద్య వర్గాలు చెబుతున్నాయి. ప్లాంట్‌లోని స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2 విభాగంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మోల్టెన్ మెటల్ ల్యాడల్ నుంచి బకెట్లు కుప్పకూలాయి. ల్యాడల్‌లో ఉన్న ద్రవ లోహం అకస్మాత్తుగా కిందపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ప్రమాదస్థలిలో 8 మంది కార్మికులు మృతిచెందగా, మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే ప్లాంట్ యాజమాన్యం అత్యవసర భద్రతా చర్యలు చేపట్టింది. గాయపడిన కార్మికులను వెంటనే సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో ప్లాంట్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ల్యాడల్‌లోని ద్రవ లోహం ఎందుకు కిందపడింది?, సాంకేతిక లోపమా? లేక భద్రతా ప్రమాణాల్లో ఏవైనా నిర్లక్ష్యం జరిగిందా? అనే కోణాల్లో అధికారులు దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని ఉన్నతాధికారులు పరిశీలించి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. అధికారిక నివేదిక వచ్చిన తర్వాతే గాయపడిన వారి సంఖ్య, మరణాల వివరాలు, ప్రమాదానికి గల అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, ప్లాంటు అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు శ్రమిస్తున్నారు. ఈ ఊహించని దుర్ఘటనతో స్టీల్ ప్లాంటులో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి గల ప్రాథమిక కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు. సంఘటన జరిగిన వెంటనే సీఎం చంద్రబాబునాయుడు, డీసీఎం పవన్ కళ్యాణ్, మాజీ సీఎం జగన్, కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల, మంత్రులు లోకేష్, బాల వీరాంజనేయులు, తదితరులు సంతాపం తెలిపారు.



**మృతి చెందిన వారు...!**

ఈ ఘటనలో టెక్నీషియన్ గొంతిన భాను కుమార్, జీవీ అప్పారావు, ఎం. కృష్ణ నాగు, జనరల్ ఫోర్‌మెన్ కె. ప్రభాకర్, మేనేజర్ గోల్డ్ కుమార్, కాంట్రాక్టు ఉద్యోగులు రమణ, త్రినాధ్, ఎన్. అప్పలరాజు మృతి చెందినట్టు ప్రాథమికంగా అంచనా వేశారు. గాయపడ్డ రావూరి మల్లిఖార్జునరావు కిమ్స్ ఆస్పత్రిలోనూ, అర్జున్ అప్పారావు, పైడిరాజు, సూరిబాబు, సత్యానంద, పల్లెల శ్రీనివాసరావు సెవెన్ హిల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని అధికారిక వర్గాలు తెలిపాయి. మరి కొందరు మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది.



### 9, 12, 15 తేదీల్లో జిల్లాలో

# యోగా వేడుకలు

### జిల్లా థీమ్‌కు అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు

### జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్నం, జూన్ 8, జయ జయహే :**

అంతర్జాతీయ యోగా దినో త్సవం-2026 సందర్భంగా జిల్లాలో యోగా వేడుకలను విజయవంతంగా నిర్వ హించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదే శించారు ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్‌కు అను గుణంగా జిల్లాలో నాలుగు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వ హించనున్నట్లు తెలిపారు సోమవారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో నిర్వ హించిన సన్నాహక సమా వేశంలో కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో జూన్ 09, 12, 15, 21వ తేదీన నాలుగు ఈవెంట్లు జరుగుతాయన్నారు. రెండు కార్య క్రమాలను ప్రముఖపర్యాటక ప్రాంతాల్లో నిర్వహించ నున్నట్లు చెప్పారు మిగిలిన కార్యక్రమాల్లో ఒకదాన్ని "ఎక్స్-సర్వీస్‌మెన" ప్రత్యేక జిల్లా థీమ్‌తో జూన్ 09వ తేదీన ఉదయం 6 గంటలకు శాతవాహన చివరి బస్ స్టాప్ సమీపంలోని నేవీ ఆధ్వర్యం లోని ఫ్లీట్ స్పోర్ట్స్ మైదానం లో నిర్వహించనున్నట్లు వెల్ల డించారు అలాగే జూన్ 21న రాష్ట్రస్థాయి వేడుకల్లో భాగం గా జిల్లాలో 1000 మందిని భాగస్వామ్యం చేస్తూ నిర్వ హించతలపెట్టిన కార్య క్రమానికి ఇప్పటి నుంచే ముందస్తు ఏర్పాట్లు చేయా లని చెప్పారు 9న జరిగే కార్యక్రమంలో నేవీకి చెందిన 300 మంది,ఎన్‌సీసీకి చెందిన 200 మంది, ఎక్స్- సర్వీస్‌మెన్ విభాగానికి చెందిన 50 మంది జిల్లా అధికారుల నుంచి మరో 50 మంది పాల్గొంటారని, మొత్తం 600 మంది భాగ స్వామ్యం అవుతారని తెలిపారు కార్యక్రమం నిర్వ హణకు నోడల్ అధికారిగా డి.ఆర్.డి.ఎ.ప్రాజెక్టు డైరెక్టర్ వ్యవహరిస్తారని చెప్పారు కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు అదే విధంగా ఈ నెల 12,15 తేదీ ల్లో జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన రుషి కొండ,ముడసర్లోవ గోల్ఫ్ క్లబ్ ప్రాంతాల్లో ప్రత్యేక యోగా వేడుకలు నిర్వహించ నున్నట్లు తెలిపారు ఒక్కో ఈవెంట్లో 500 మందిని భాగస్వామ్యం చేయ నున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, జీవీఎంసీ అదనపు కమిషనర్ సత్యవేణి, డి.ఆర్.డి.ఎ.పీడీ లక్ష్మీపతి, టూరిజం అధికారిణి మాధవి ఆయుష్ విభాగం అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌లో గంటా

### కలుషిత మంచినీటి సరఫరాపై ఆగ్రహం

**భీమిలి, జూన్ 8: (జయ జయహే)**



భీమిలి మండల పరిషత్ ఆవరణలోని నిర్మించిన నూతన భవనాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఈ భవనంలో నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ (సీవీఏపీ) కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. జీవీఎంసీ 2 వ వార్డు పరిధిలోని సంతపేట సమీపంలో పైప్ లైన్ ద్వారా కలుషిత నీరు వస్తుందని ఒక బాటిల్ లో నీరు తీసుకువచ్చి ఎమ్మెల్యేకు చూపించగా, అధికారులపై గంటా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే నీటి సరఫరా నిలిపి వేసి ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా మంచినీరు అందించాలని.. యుద్ధప్రాతిపదికన పైప్ లైన్ మరమ్మత్తు చేయాలని ఆదేశించారు. బిల్లాలమెట్ట హౌ సింగ్ కాలనీలో అవకతవకల గురించి ఫిర్యాదు చేయగా తానే స్వయంగా వచ్చి తనిఖీ చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలని పలువురు కోరారు. మజ్జిపేటలో సాగులో ఉన్న రైతులు, పట్టాదారుల మధ్య నెలకొన్న వివాదాన్ని, రీ సర్వేలో జరుగుతున్న పొరపాట్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. జీవీఎంసీ షాపులకు అడ్డంగా ఉంచిన కంటైనర్, అనధికార షాపులు తొలగించాలని సూచించారు. భీమిలి జోనల్ కమిషనర్ ఎం. విజయ్ కుమార్, ఎమ్మార్వో పి.రామారావు, ఎంపీడీఓ నరసింహారావు, డిప్యూటీ ఎంపీడీఓ రమేష్ నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, సరగడ అప్పారావు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా నూకరాజు, కంటుభుక్త రామానాయుడు, గొలగాని నరేంద్ర, తమ్మిన సూరిబాబు, పరిమి భువనేశ్వరి, కొప్పుల కృష్ణ, జెర్రిపోతుల ప్రసాద్, గరికిన ఎల్లాజీ, చురకల రమణ, దండి వెంకటేష్, కనకల అప్పలనాయుడు, లొడగల అప్పారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు స్పందన కరువు

**ముంచంగిపుట్టు, జయ జయహే:**

స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి ఆశించిన స్థాయిలో ప్రజల నుంచి స్పందన లభించలేదు. వివిధ సమస్యలపై వినతులు స్వీకరించేందుకు అధికారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి ఉన్నప్పటికీ, కేవలం 9 వినతులు మాత్రమే అందాయి. గత కొంతకాలంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన వినతులకు సకాలంలో పరిష్కారం లభించకపోవడం, అలాగే కార్యక్రమంపై గ్రామీణ స్థాయిలో తగిన ప్రచారం జరగకపోవడం వల్ల ప్రజల్లో ఆసక్తి తగ్గిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపడంతో పాటు కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహిస్తే స్పందన మరింత పెరిగే అవకాశముందని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు మాత్రం అందిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై కదిలిన కేంద్ర మంత్రులు

### విశాఖకు హుటాహుటిన బయల్దేరిన కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాస వర్మ

### 1500 డిగ్రీల వేడితో ద్రవరూప ఉక్కు తరలిస్తుండగా పేలుడు

### క్షతగాత్రుల కోసం సిద్ధంగా ఎయిర్ అంబులెన్స్

### కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడి

**భీమవరం, జూన్ 8, జయ జయహే**



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం అత్యంత దురదృష్టకరమైన సంఘటన అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భీమవరంలోని క్యాంపు కార్యాలయంలో వద్ద విలేకరులతో వైజాగ్ ప్రమాదంపై కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ లో జరిగిన దుర్ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. స్టీల్ తయారీ ప్రాసెస్‌లో భాగంగా సుమారు 1500 డిగ్రీల సెల్సియస్ అత్యధిక ఉష్ణోగ్రతతో కూడిన 150 టన్నుల ద్రవరూప ఉక్కు ను లాడెల్ ద్వారా నెంబర్-2 మిషన్ దగ్గరకు తరలిస్తున్న సమయంలో ఈ బ్లాస్ట్ జరిగినట్లు ప్రాథమిక సమాచారం అందింది అన్నారు. ఈ ప్రమాదంలో దాదాపు ఎనిమిది మంది కార్మికులు మరణించడం అత్యంత విచారకరం అని, వారి కుటుంబాలకు మనమంతా అండగా ఉంటూ భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో పక్క మిషన్ దగ్గర విధుల్లో ఉన్న ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు అని వారిలో నలుగురి పరిస్థితి ప్రస్తుతం క్షేమంగానే ఉన్నప్పటికీ, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు అన్నారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్యం అందించడమే మా మొదటి ప్రాధాన్యత అన్నారు. అవసరమైతే వారిని తదుపరి మెరుగైన వైద్యం కోసం తరలించేందుకు ప్రభుత్వం తరపున ఎయిర్ అంబులెన్స్ ను కూడా సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రమాద తీవ్రత దృష్ట్యా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ క్యాబినెట్ మంత్రి హెచ్.డి. కుమారస్వామి కూడా ఈ రాత్రికే విశాఖపట్నం చేరుకుంటున్నట్లు శ్రీనివాస వర్మ తెలిపారు. తీవ్రమైన వేడి మంటల కారణంగా ప్రస్తుతానికి ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లే పరిస్థితి లేదని అధికారులు తెలిపారని అయితే తాము రాత్రికి వైజాగ్ చేరుకుని క్షేత్రస్థాయిలో ప్లాంట్ లోని తాజా పరిస్థితిని పూర్తిగా సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్టీల్ తయారీ ప్రాసెస్‌లో ఎక్కడ పొరపాటు జరిగిందనేది పూర్తిగా తేలాల్సి ఉందని శ్రీనివాస వర్మ అన్నారు. లాడెల్ పైనుంచి లిక్విడ్ తరలించే సమయంలో అక్కడ ఏదైనా సాంకేతిక లోపం వల్ల వైర్లు తెగాయా, లేదా అసలు ఏ విధంగా ఈ పేలుడు సంభవించింది అనే కోణంలో పూర్తిస్థాయిలో నిజానిజాలు తెలుసుకుంటామని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ స్పష్టం చేశారు. రోడ్డు మార్గంలో కారులో వైజాగ్ కు శ్రీనివాస్ వర్మ బయలుదేరారు.




## సిద్ధాంతంలో మూతబడిన ఇసుక ర్యాంపు తెరవాలి

**పెనుగొండ, జయ జయహే, జూన్ 8**

పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామంలో మూతబడిన ఇసుక ర్యాంపును వెంటనే తెరవాలని పెనుగొండ మండల సిఐటియు నాయకులు నిరసన చేపట్టారు. ర్యాంపు మూసి వేయడంతో భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారని, ప్రతి కుటుంబం ఇసుక ర్యాంపు పై ఆధారపడి జీవిస్తుందని నాయకులు తెలిపారు. ర్యాంపును తెరిచి ప్రతి కుటుంబానికి పని కల్పించాలని సిఐటియు నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

For a pure tomorrow.. జయహో

# బాలల కథల పోటీలకు ఆహ్వానం

## డా. గజల్ శ్రీనివాస్, ఆంధ్ర సారస్వత పరిషత్తు, అధ్యక్షులు

**ఒంగోలు (జయ జయహే)**

ఒంగోలు నగరంలోని నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో 2026 డిసెంబర్ 5, 6 తేదీలలో జరగనున్న నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభలు - బాలలు సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో

బాలబాలికల కోసం తెలుగు కథల రచనా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు, ముమ్మారు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డా. గజల్ శ్రీనివాస్ ప్రకటించారు.తెలుగు భాషా సాహిత్యాల పట్ల చిన్నారుల్లో ఆసక్తి పెంపొందించడం, సృజనాత్మక రచనా నైపుణ్యాలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు.పోటీలు రెండు విభాగాలలో నిర్వహించబడతాయి.

మొదటి విభాగం: 6 నుండి 10 సంవత్సరాల లోపు పిల్లలు

రెండవ విభాగం: 11 నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలు

ముఖ్యమైన తేదీలు:కథలు పంపవలసిన చివరి తేదీ: 31 జూలై 2026.

విజేతల ప్రకటన: 10 ఆగస్టు 2026.

పోటీ నిబంధనలు:కథ రెండు ఏ4 సైజు పేజీలకు




మించకూడదు.కథ పూర్తిగా రచయిత స్వంత సృజన అయి ఉండాలి.ఇంతకు ముందు ఎక్కడా ప్రచురితం కాని రచన మాత్రమే పంపాలి. అనువాదాలు అనుమతించబడవు.

తెల్లకాగితంపై స్పష్టంగా ఒకవైపు మాత్రమే రాయాలి లేదా తెలుగులో టైప్ చేసి పంపవచ్చు.కథ చివర రచయిత పేరు, వయస్సు, తల్లిదండ్రుల పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నంబర్ తప్పనిసరిగా పేర్కొనాలి.న్యాయనిర్ణేతల నిర్ణయమే తుది నిర్ణయంగా పరిగణించబడుతుంది.

బహుమతులు:ప్రథమ బహుమతి -- 3,116/-ద్వితీయ బహుమతి -- 2,116/-తృతీయ బహుమతి -- 1,116/-

మూడు ప్రోత్సాహక బహుమతులు -- 516/-

చొప్పునవిజేతలకు నగదు బహుమతులతో పాటు ప్రశంసాపత్రం, పతకం ప్రపంచ తెలుగు మహాసభల వేదికపై అందజేయబడతాయి.కథలు పంపవలసిన చిరునామా: ధూళిపాళ్ళ మాధవి,సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9949735253

ఈ-మెయిల్: prapanchatelugukadhalu2026@gmail.com.

తెలుగు భాషను ప్రేమించే చిన్నారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా బాలల ప్రపంచ తెలుగు మహా సభల కార్యక్రమాల అంతర్జాతీయ, జాతీయసమన్వయకర్తలు రాధికా మంగిపూడి, కొల్లి రమావతి కోరారు.

అర్హత కలిగిన కథలు వివిధ తెలుగు పత్రికలయందు, ప్రత్యేక సంచికల యందు ప్రచురితము కాగలవని మహా సభలముఖ్య సమన్వయ కర్తలు డా.కొత్త మురళీధర్ రెడ్డి, కోగంటి శ్రీకాంత్ లు తెలిపారు.




## పెనుగొండలో 'మీ భూమి మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

**పెనుగొండ, జయ జయహే, జూన్ 8**

పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామం లో సోమవారం నిర్వహించిన 'మీ భూమి మీ హక్కు ' కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. పశ్చిమగోదావరి జిల్లా ఎప్పుడు వచ్చిన అహల్లాదకారంగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. పంటలు పండించడంలో పశ్చిమగోదావరి జిల్లా వాళ్లను మించిన వారు లేరని, భూమితో రైతులకు విడదీయరాని సంబంధము ఉందని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ,, అలాగే రాష్ట్ర మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# బొల్లవరపు జాన్ వెస్లీని కలిసిన బిషప్ మెంటే ఆస్కనాజ్

విశాఖపట్నం శంకర్ మఠం రోడ్ లలితా నగర్ లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ క్యాంప్ కార్యాలయం లో ఏపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీని మర్యాదపూర్వకంగా కలిసిన క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం నుండి నూతనంగా నియమితులైన బిషప్ మెంటే అస్కనాజ్ . ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ పార్టీ మరలా అధికారంలోకి వచ్చే విధంగా కష్టపడి పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినఈ రెండు సంవత్సరములలోనే ఈ కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోయిందని ఇప్పటికే ఈ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించినందుకు ప్రజలందరూ బాధపడుతున్నారని తెలియజేస్తూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మనందరం కలిసి పని చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఈ సందర్భంగా జాన్ వెస్లీ తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కొవ్వూరు వైఎస్ ఆర్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ స్టేట్ సంయుక్త కార్యదర్శి. రెవ యం బుజ్జి బాబు ఆరిరేవుల,కొవ్వూరు మండల వైయస్ ఆర్ సీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, రెవ జి జేమ్స్ ప్రకాశ్ కొవ్వూరు, రెవ జి సామ్యేల్ రాజు పాల్గొన్నారు



# విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాలపై నిఘా!

**ఇటీవలి కాలంలో మాదక ద్రవ్యాల పట్టివేత ఆందోళన కలిగిస్తోంది. ఎక్కడికక్క నిత్యం ఎక్కో ఓ చోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉ న్నాయి. ఉమమడి తెలుగు రాష్ట్రాల్లో గంజాయి విపరీతంగా సరఫరా అవుతోంది. ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా, డ్రగ్స్ సరఫరా ఆగడం లేదు. చాపకింద నీరులా డ్రగ్స్ రవాణా సాగుతుతోంది. కాలేజీలు, స్కూళ్లు తెరుస్తున్న వేళ ప్రభుత్వాలు అప్రమత్తం కావాలి. మాదక ద్రవ్యాలు చిన్నారులను చిదిమేయకుండా చూడాలి. తల్లిదండ్రులు కూడా పిల్లల కదలికలను గమనిస్తూ ఉండాలి. ఎవరు ఎవరితో వెళుతున్నారు..ఎక్కడికి అన్నది గుర్తించాలి. మాదక ద్రవ్యాల ముఠాలు విద్యార్థులను లక్ష్యంగా చేసుకని వ్యాపారాలు చేస్తున్నాయి. కఠినంగా వ్యవహరించకపోతే యువత తీవ్ర ప్రమాదంలో పడేలా ఉంది. పిల్లల ప్రవర్తనను, వారు ఎక్కడెక్కడి వెళుతున్నారన్నది తల్లిదండ్రుల నిరతంరం గమనించాలి.**



వారరు ఎవరి వలలో అయినా పడుతున్నారా అన్నది గుర్తించాలి. విద్యా సంస్థల్లో అవసరమైతే చెకింగ్స్ పెట్టాలి. ఈ రకంగా పిల్లలపై దుష్ప్రభావం చూపకుండా చేయాలి. మాదక ద్రవ్యాల ముఠాలు ఇప్పటికే ఐటి రంగాన్ని, సినిమా రంగాన్ని కేడా ప్రభావితం చేస్తున్నాయి. డ్రగ్స్ పార్టీలు కలకలం రేపుతున్నాయి. ఫామ్‌హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ వాడకం పెరిగింది. ఇటీవల పలు కేసుల్లో ఇది నిరూపితం అయ్యింది. ఇతర దేశాలతో పోల్చితే భారతదేశంలో మాదకద్రవ్యాల వినియోగం తక్కువగా ఉంది. అయితే ప్రపంచ వ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో భారత్ క్రమేణా కీలక పాత్ర వహిస్తోంది. సహజంగానే ఇది ఆందోళన కలిగించే అంశం. విశ్వవ్యాప్తంగా ఉత్పత్తి అవుతోన్న హెరాయిన్‌లో 95శాతం థాయిలాండ్, బర్మా, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్ లలోనే ఉత్పత్తి అవుతోంది. ఈ దేశాల మధ్య ఉన్న భారత్‌కు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం కత్తి మీద సాముగా ఉంది. మాదక ద్రవ్యాల అక్రమరవాణాకు భౌగోళికంగా భారత్ అనువుగా ఉంది. దీంతో అంతర్జాతీయ ముఠాలు భారత్‌పై కన్నేసి ఉంచాయి. భారత్ నుంచి విదేశాలకు నిత్యం రాకపోకలు సాగించే ప్రవాసులను పావులుగా వాడుకోవడానికి ఆ మాఫియా ముఠాలు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నాయి. మాదక ద్రవ్యాలన్నింటిలోనూ ఖరీదైన హెరాయిన్‌ను భారతదేశంలో ప్రతి రోజు సగటున 28 లక్షల మంది ఒక టన్ను మేరకు వినియోగిస్తున్నట్టు ఒక సర్వేలో వెల్లడయింది. కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ఈ విషయాన్ని తెలిపింది.



దీన్ని బట్టి మాదక ద్రవ్యాల వినియోగం ఎంతగా పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఒక్క హెరాయిన్ ద్వారా భారత్‌లోకి ప్రతి సంవత్సరం 1.44 లక్షల కోట్ల రూపాయల సొమ్ము మనీలాండరింగ్ ద్వారా వస్తుందని కూడా కేంద్రప్రభుత్వ అధ్వర్యంలోని జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ సంస్థ అంచనా వేసింది. ఆరంభంలోనే ఈ అక్రమాన్ని నిర్మూలించడానికి సమగ్ర చర్యలు తీసుకోకపోతే తెలుగు రాష్ట్రాల, పంజాబ్‌కు తేడా లేకుండాపోతుంది. మరీ ముఖ్యంగా స్కూళ్లు, కాలేజీలు లక్ష్యంగా ముఠాలు పనిచేస్తున్నట్లు ఇటీవల గుర్తించారు. పిల్లు మాదక ద్రవ్యాలకు బానిసలైతే వారిని దారిలోకి తీసుకుని రావడం కష్టం. అందువల్ల ఈ ముఠాల మూలాలను కనుగొని వాటిని నిర్మూలించాల్సి ఉంది. తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రవాసులతో పాటుగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రవాసుల ద్వారా వారికే తెలియకుండా మాదక ద్రవ్యాలను విదేశాలకు సరఫరా చేస్తున్నట్లుగా ఇప్పటి వరకు బహిర్గతమైన కేసుల ద్వారా తెలుస్తోంది. గల్ఫ్ దేశాల్లో మాదక ద్రవ్యాల రవానా, సేవనం పై కఠిన ఆంక్షలు ఉన్నాయి. అక్కడ చాలామంది కఠిన శిక్షలకు గురవుతున్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నేరంపై గల్ఫ్ దేశాలలో ముఖ్యంగా కువైత్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రవాసులు అధిక సంఖ్యలో జైళ్ళలో మగ్గుతున్నారు. కువైత్ కేంద్ర కారాగారంలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై శిక్ష అనుభవిస్తున్న భారతీయ ఖైదీలలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే అత్యధికంగా ఉన్నారు. హెరాయిన్ కంటే స్వల్ప ప్రభావం కలిగిన ఔషధ మందులు, గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డ వారు యు.ఏ.ఇ., ఖతర్ తదితర దేశాలలోని జైళ్ళలో మగ్గుతున్నారు. దురదృష్టవశాత్తు వీరి నేరాల విషయమై స్వదేశంలోని పోలీసులు లోతుగా విచారణ చేయలేకపోతున్నారు. కొన్ని కేసులలో దర్యాప్తునకు సహకరించడానికి కుటుంబ సభ్యులు ముందుకు రావడం లేదు. మరి కొన్ని కేసులలో స్మగ్లింగ్ ముఠాలు గల్ఫ్ జైళ్ళలో మగ్గుతున్న వారి కుటుంబ సభ్యులకు నెలకు కొంత మొత్తం పారితోషికం ఇస్తున్నారు. దీంతో సంబంధిత ఖైదీల కుటుంబాలు కూడా దర్యాప్తునకు సహకరించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. విదేశాలకు అక్రమ రవాణా అటుంచి స్వదేశంలోనూ మాదక ద్రవ్యాల వినియోగం పెరిగిపోతోంది. హైదరాబాద్‌తో సహా దేశవ్యాప్తంగా పలు నగరాలలో యువతీయువకులు మాదక ద్రవ్యాల వ్యసనానికి గురవుతున్నారు. గల్ఫ్‌లో పుట్టిపెరిగిన కొంత మంది పిల్లలను వారి తల్లిదండ్రులు ఉన్నత విద్యాభ్యాసానికై హైదరాబాద్‌కు పంపించడానికి డ్రగ్స్ కారణంగా భయపడుతున్నారు. ఈ క్రమంలో స్కూళ్లు, కాలేజీల్లో నిఘా పెంచాలి. పిల్లలు ఎవరితో వెళుతున్నారో గుర్తించాలి. కాలేజీలు, స్కూళ్ల పరిసరాల్లో సిసి కెమెరాలను పెంచాలి. దీంతో పిల్లల యోగక్షేమాలకు కూడా అవకాశం ఏర్పడుతుంది. దేశంలో యువతను డ్రగ్స్ మహమ్మారి నుంచి కాపడే యత్నం చేయాలి. డ్రగ్స్ రవాణాపై మరింత కఠనంగా వ్యవహరిస్తే తప్ప ఇది సాధ్యం కాదు.



Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com